
ప్రతి అక్షరం - ప్రజల కోసం
# రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
పేజీలు : 8
సంపుటి : 3
సంచిక : 68
శనివారం 10 ఆగస్టు 2024 | చీఫ్ ఎడిటర్ : గొట్టిపర్తి భాస్కర్ | HYDERABAD, KARIMNAGAR, KHAMMAM, NALGONDA, NIZAMABAD, WARANGAL, MAHABUBNAGAR.RANGAREDDY, MEDAK, ADILABAD

## క్రికెటర్ సిరాజ్‌కు ఇంటి స్థలం



జూబ్లీహిల్స్‌లో 600 గజాలు కేటాయించిన ప్రభుత్వం

ఖమ్మంలో మెడికల్ కాలేజీ ఏర్పాటు కోసం 52.26 ఎకరాలు

.. వివరాలు7లో

# సుంకిశాల ప్రాజెక్టుపై అసత్య ప్రచారం

### రిటైనింగ్ వాల్ కూలినా ఎందుకు దాచి పెట్టారు

సుంకిశాలతో నగర నీటి అవసరాలు తీర్చాం

నగర నీటికోసం చంద్రబాబు, వైఎస్ కృషి చేశారు

సుంకిశాల ఘటనకు సిఎం రేవంత్‌దే బాధ్యత

మంచి జరిగితే వారి ఖాతాలో..

లేకపోతే మా ఖాతాలోనా?

ప్రభుత్వ తీరుపై మండిపడ్డ బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్



హైదరాబాద్,ఆగస్ట్ 9 : సుంకిశాల ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం అసత్య ప్రచారం చేస్తోందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. హైదరాబాద్ నీటి అవసరాల కోసం

మిగతా 2 లో



# తెలంగాణ..ఇకపై ఫ్యూచర్ స్టేట్

### తెలంగాణకు ట్యాగ్‌లైన్ ఖరారు చేసిన ముఖ్యమంత్రి రేవంత్



హైదరాబాద్ పునర్నిర్మాణ ప్రాజెక్టులకు పర్యాయపదమిది

రండి.. అంతా కలిసి సరికొత్త భవిష్యత్తును తీర్చిదిద్దుకుందాం

అమెరికాలో ఏఐ రౌండ్ టేబుల్ సదస్సులో ముఖ్యమంత్రి పిలుపు

మీరు పెట్టే ప్రతి రూపాయికి మంచి ప్రతిఫలం ఉంటుందని భరోసా

అడోబ్ సీఈవో శంతను నారాయణ్‌తో సమావేశం

హైదరాబాద్‌లో ఆమ్జెన్ రిసెర్చి సెంటర్.. 3000 మందికి కొలువులు

గ్రీన్ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తామన్న ఆరమ్ ఈక్విటీ పార్టనర్స్

పదేళ్లలో ట్రిలియన్ డాలర్ల స్థాయికి: మంత్రి శ్రీధర్ బాబు

తెలంగాణకు 'ఫ్యూచర్ స్టేట్' అనే ట్యాగ్‌లైన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖరారు చేశారు. ఈ ఫ్యూచర్ స్టేట్ ప్రాజెక్టుల్లో భాగస్వామి అయ్యేందుకు ప్రముఖ టెక్ దిగ్గజం అడోబ్ సంస్థ సానుకూలత వ్యక్తం చేసింది. హైదరాబాద్‌లో రిసెర్చ్ సెంటర్ ఏర్పాటుకు ప్రముఖ బయోటెక్నాలజీ కంపెనీ ఆమ్జెన్ సిద్ధమైంది. ఈ ఏడాది చివర్లో ప్రారంభమయ్యే ఈ రిసెర్చి సెంటర్లో 3000 మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. అలాగే.. కృత్రిమమేధ ఆధారంగా పనిచేసే తదుపరి తరం గ్రీన్ డేటా సెంటర్‌ను త్వరలో హైదరాబాద్‌లో నిర్మించనున్నట్టు ఆరమ్ ఈక్విటీ పార్ట్‌నర్స్ సంస్థ ప్రకటించింది.

హైదరాబాద్, ఆగస్టు 9 : తెలంగాణకు పెట్టుబడులు సమకూర్చేందుకు అమెరికాలో పర్యటిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి వివిధ కంపెనీల అధిపతులు, ప్రతినిధులతో చర్చలు జరిపారు. డాలస్, క్యాలిఫోర్నియా తదితర పట్టణాల్లో పర్యటించి రాబోయే దశాబ్ద కాలంలో ఫ్యూచర్ స్టేట్‌గా నిలవనున్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు. క్యాలిఫోర్నియాలో

మిగతా 2 లో

## ఎస్సీ, ఎస్టీలకు క్రిమిలేయర్ ను అమలు చేయవద్దు

### ప్రధాని మోడీకి బీజేపీకి చెందిన ఎస్సీ, ఎస్టీ ఎంపీలు విజ్ఞప్తి



.. వివరాలు 2లో



# మనీష్ సిసోడియాకు భారీ ఊరట

### బెయిల్ మంజూరు చేసిన సుప్రం కోర్టు

### 17 నెలల సుదీర్ఘ కాలంతరవాత విముక్తి

న్యూఢిల్లీ,ఆగస్ట్9 : సిసోడియాకు సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. సుదీర్ఘ నిరీక్షణ అనంతరం ఆయనకు షరతులతో కూడిన బెయిల్‌ను సుప్రీం మంజూరు చేసింది. ఈ మేరకు ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం, ఆప్ నేత మనీష్ సిసోడియా బెయిల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు తీర్పు వెలువడింది. ఎక్సైజ్ పాలసీ కేసులో 17 నెలల తర్వాత ఆయనకు బెయిల్ మంజూరు చేస్తూ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం తుది తీర్పును వెలువరించింది. ప్రతి సోమవారం దర్యాప్తు సంస్థ ముందు హాజరుకావాలని సిసోడియాను సుప్రీం ఆదేశించింది. సీబీఐ, ఈడీ కేసులను విడివిడిగా సుప్రీం విచారించింది. విచారణ

మిగతా 2 లో





# ఆగష్టు 15లోపు రెండు లక్షల రుణమాఫీ

వైరా సభ ద్వారా రైతులకు రుణవిముక్తి ప్రకటన

రైతులతో ఆనాడు భారీ బహిరంగ సభ

ఇందిరమ్మ రాజ్యంతో రైతుల్లో ఆనందం

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి

ఖమ్మం,ఆగస్ట్9 : రెండు లక్షల వరకు ఆగష్టు 15లోపు చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో నిబద్ధతతో పని చేస్తున్నామన్నారు. ఆగస్ట్ 15లోపు రుణాలు వైరాలో భారీ రైతు బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రివర్గం, ఎమ్మెల్యేలు పెద్ద ఎత్తున పాల్గొంటారన్నారు. వైరా నుంచి ఆగష్టు 15న రాష్ట్రంలో రైతులకు

మిగతా 2 లో



# సుంకిశాల పాపం బీఆర్ఎస్ ప్రభుత్వానిదే

సంఘటన చిన్నదే.. నష్టం తక్కువే

ఆందోళన వద్దు.. కాంట్రాక్టరే భరిస్తారు

ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

కాంగ్రెస్ సర్కారుపై విమర్శలు సరికాదు: గుత్తా

నల్లగొండ,ఆగస్ట్9 : బీఆర్ఎస్ హయాంలోనే సుంకిశాల పంప్ హౌజ్ పనులు జరిగాయని భారీ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కూలిపోయిన రిటైనింగ్ వాల్‌ను శుక్రవారం మంత్రులు పరిశీలించారు. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డితో కలిసి ఉత్తమ్ సుంకిశాల పంప్ హౌజ్ ను సందర్శించారు. అనంతరం మీడియాతో

మిగతా 2 లో

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
శనివారం 10 ఆగస్టు 2024





# ఆంధ్రప్రగతి గ్రామీణబ్యాంకు శ్రీశైలం శాఖ వారు దేవస్థానానికి ట్రాక్టర్ విరాళం




శ్రీశైలం, ఆగస్టు 9 ( రోమింగ్ న్యూస్ ) ఆంధ్రప్రగతి గ్రామీణబ్యాంకు శ్రీశైలం శాఖ వారు దేవస్థానానికి ట్రాక్టరును సమర్పించారు. ఈ మేరకు బ్యాంకు చైర్మెన్ ఎస్. సత్యప్రకాశ్ సింగ్, కడప వారు సదరు ట్రాక్టరును కార్యనిర్వహణాధికారి శ్రీ డి. పెద్దిరాజు వారికి అందజేయడం జరిగింది. ఈ ట్రాక్టరు విలువ రూ.12 లక్షల దాకా ఉంటుందని బ్యాంకు అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముందుగా గంగాధరమండపము వద్ద ట్రాక్టరుకు వాహనపూజలను జరిపించబడ్డాయి. కార్యక్రమానంతరం బ్యాంకు అధికారులకు స్వామిఅమ్మవార్ల శేషవస్త్రాలు, లడ్డూ ప్రసాదాలు, స్వామిఅమ్మవార్ల చిత్రపటాన్ని అందజేయబడ్డాయి. ఈ కార్యక్రమములో దేవస్థానం ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు వి. రామకృష్ణ, డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు ( ఐ/సి) చంద్రశేఖరశర్మ, ఆంధ్రప్రగతి గ్రామీణబ్యాంకు, నంద్యాల రీజినల్ మేనేజర్ పి.వి. రమణ, శ్రీశైలం శాఖ మేనేజరు కె.సుబ్రహ్మణ్యం, స్థానిక ఆంధ్రప్రగతి గ్రామీణబ్యాంకు శాఖ పూర్వపు మేనేజర్ కె. రామచంద్రశర్మ, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# పుట్టినరోజునసామాజిక సేవా కార్యక్రమం చేయడం అభినందనీయం




కేసముద్రం ఆగస్టు 9 (రోమింగ్ న్యూస్): పుట్టినరోజు వేడుకల్లో వృధా ఖర్చులు చేయకుండా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడంఅభినందనీయమని కల్వల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ అన్నారు. కల్వల ఉన్నత పాఠశాలలో శుక్రవారం కేసముద్రం లయన్స్ క్లబ్ సభ్యుడు సట్ల శివభరత్ సతీమణి కావ్య పుట్టినరోజు సందర్భంగా రూ.22వేల విలువైన టై, బెల్టులను 180 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు. అంతకుముందు విద్యార్థుల సమక్షంలో కావ్య కేక్ కట్ చేసి తన పుట్టినరోజును జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో ప్రధానోపాధ్యాయుడు బండారు నరేందర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు కోసం లయన్స్ క్లబ్ చేయూతనివ్వడం హర్షనీయమని అన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు. విద్యార్థులు తమకు ఉన్న అవకాశాలను వినియోగించుకొని ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచిపేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం లయన్స్ క్లబ్ కార్యదర్శి రావుల నవీన్ రెడ్డి,కోశాధికారి లక్కాకుల సత్యనారాయణ, క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కె.చంద్రశేఖర్,పాస్ట్ జడ్సీలు చందా గోపి, యర్నం శ్రీరాములు, పాస్ట్ ప్రెసిడెంట్లు బోగోజు నాగేశ్వరాచారి,బెజ్జం ప్రేమ్ కుమార్,క్లబ్ సభ్యులు చింతా కరుణాకర్, మంచన సతీష్, రాపోలు శ్రీనివాస్, రాపాక కుమారస్వామి, శామకూరి నర్సయ్య, మారం సమ్మిరెడ్డి తాళ్లపల్లి రాజు, మదిపెద్ది వెంకటేష్,కొడకండ్ల ప్రభాకర్,నల్ల కిరణ్,ఆకుల సుధాకర్,ఉపాధ్యాయులు ఆర్.యాకాంబ్రం, బాలశౌరెడ్డి, ఎం.యాకాంబ్రం, ఎం.శ్రీనివాస్, నాగేందర్, రాజేంద్రాచారి, జుబేర్ అలీ, రాగి బిక్షపతి, పీడీ కొప్పుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త రేషన్ కార్డులను జారీచేయాలి



కేసముద్రం ఆగస్టు 9 (రోమింగ్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులను జారీ చేయకుండా ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ నాలుగు మండలాల సంయుక్త కార్యదర్శి కన్మంతరెడ్డి భాస్కర్ రెడ్డి ఆరోపించారు.ఈనెల 21న ప్రజా సమస్యల పరిష్కారానికి నిర్వహించే ఛలో హైదరాబాద్ కరపత్రాలను కేసముద్రంలో శుక్రవారం ఆవిష్కరించి మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ తెల్ల రేషన్ కార్డులను ఇవ్వాలని డిమాండ్ చేశారు.తెల్ల రేషన్ కార్డు లేకుండా 6 గ్యారంటీల పథకాన్ని అమలు చేస్తున్నారని,దీనివల్ల సంక్షేమ పథకాలు కొత్తగా ఏర్పడిన కుటుంబాలకు దక్కడం లేదని అన్నారు.ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలాన్ని కేటాయించాలని,గృహ నిర్మాణానికి ఇందిరమ్మ పథకంలో రూ.10 లక్షలను మంజూరు చేయాలని అర్హులైన వారికి నూతన వృద్ధాప్య, వితంతు,వికలాంగుల పింఛన్లను మంజూరు చేయాలని కోరారు. గృహజ్యోతి పథకంలో లబ్ధిదారులకు కరెంటు మీటరు, గ్యాస్ కనెక్షన్ నెంబర్లతో లింకు కాకపోవడంతో చాలామందికి పథకం అమలు కావడం లేదని, దీంతో లబ్ధిదారులు ఎంపీడీవో కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని ధరణి పోర్టల్ లోని లోపాల కారణంగా ఏళ్ల తరబడి రైతులు తమ భూముల వివరాలను సరిచేసుకునేందుకు తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. వెంటనే ధరణి పోర్టల్ ను సవరించి అన్ని రకాల సమస్యలకు తహసిల్దార్ స్థాయిలోనే పరిష్కారాన్ని చూపే విధంగా ధరణి పోర్టల్ ను సవరించాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఈనెల 21న హైదరాబాదులో నిర్వహించే ధర్నాకు వేలాదిగా తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జంపాల రాంప్రసాద్,భూక్య వెంకన్న, గూగులోత్ బిక్షం,బాలు, సురేందర్,లక్ష్మయ్య,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఈయేడు ఘనంగా పంద్రాగస్ట్ వేడుకలు

## పంచాయితీలకు నిధులు పెంచుతూ పవన్ ఆదేశాలు

అమరావతి,ఆగస్ట్ 9 : గ్రామాల్లో పంద్రాగస్టు వేడుకలు ఘనంగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఈమేరకు వేడుకల నిర్వహణ కోసం పంచాయతీలకు నిధులు పెంచినట్లు తెలిపారు. మైనర్ పంచాయతీలకు రూ.100నుంచి రూ.10 వేలు, మేజర్ పంచాయతీలకు రూ.250 నుంచి రూ.25వేలకు పెంచినట్లు తెలిపారు. గణతంత్ర దినోత్సవ వేడుకలకూ ఇదే విధంగా నిధులు ఇస్తామన్నారు. పంద్రాగస్టున పాఠశాలల్లో డిబేట్, క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించాలన్నారు.. విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించి.. బహుమతులు ఇవ్వాలి. ఆగస్టు 15న పాఠశాలల్లో స్వాతంత్య్ర సమరయోధులను, రక్షణ రంగంలో పని చేసిన వారిని, పారిశుధ్య కార్మికులను సత్కరించాలి. పిల్లలందరికీ చాక్లెట్లు, బిస్కెట్లు ఇవ్వాలని పవన్ సూచించారు.







# అచ్చంపేటలో ట్రస్మా ప్రేరణ 4.0 సక్సెస్

అచ్చంపేట, రోమింగ్ న్యూస్: అచ్చంపేటలో నిర్వహించిన ట్రస్మా ప్రేరణ 4.0 ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమం విజయవంతమైంది. ట్రస్మా రాష్ట్ర ప్రేరణ 4.0 ప్రోగ్రాం
ఇన్నోవేషన్ ఇన్ ఎడ్యుకేషన్ ట్రేనింగ్ ఫర్ టీచర్స్ అండ్ ప్రిన్సిపాల్స్ ఇన్ అచ్చంపేట గా నిలిచిపోనుంది. నాగర్కర్నూల్ జిల్లా జైర్ స్కూల్ లో జరిగిన ఈ కార్యక్రమానికి ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు సాదుల మధుసూదన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రస్మా బడ్జెట్ ప్రైవేట్ స్కూల్స్ మనుగడకు శిక్షణ ఎంతో దోహదపడుతుందని చెప్పారు ఇప్పటికీ నాలుగు దఫాలుగా పలు జిల్లాలలో శిక్షణ కార్యక్రమాలు ఇవ్వడం వల్ల ఉపాధ్యాయుల్లో బోధన మెరుగుపడిందని చెప్పారు కార్పొరేటు విద్యను తలదన్నే విధంగా బడ్జెట్ స్కూల్స్ ఎదుగుతున్నాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నిర్వహిస్తున్న శిక్షణలు ఉపాధ్యాయులలో సమూలమైన మార్పులకు శ్రీకారం పలుకుతున్నాయని చెప్పారు. ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు నేర్చుకుంటూ భోజన చేయడం విద్యార్థుల్లో పూర్తి పరిపక్వత కు కారణమవుతున్నాయన్నారు. పోటీ ప్రపంచంలో విద్యార్థులను విజేతలుగా నిలవడానికి శయ శక్తులా బడ్జెట్ ప్రైవేట్ స్కూల్స్ కృషి చేస్తున్నాయని ప్రశంసించారు.
ట్రస్మా రాష్ట్ర సలహాదారులు లయన్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డ్, జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ కార్యదర్శి, కోశాధికారి, జిల్లా మెంబెర్స్, వ్యవస్థాపకులు,
ప్రిప్రైమారి టీచర్స్ సుమారు 200వరకు ఫుల్ డే కార్యక్రమంగా జరిగింది. వండర్ కిడ్స్ రామానాయుడు మరియు హలరాజు తదితరులు పాల్గొన్నారు. కోమటిరెడ్డి గోపాల్ రెడ్డ్ మాట్లాడుతూ ప్రాథమిక విద్య చాలా ముఖ్యం అని పిల్లలు చిన్నతనములోనే ఎక్కువగా నేర్చికుంటారన్నారు. అందువల్ల మొదట తల్లితండ్రులు తరువాత గురువులదే స్థానం అన్నారు. అందువల్ల ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు స్కిల్స్ నేర్చికంటూ పిల్లలని గొప్ప భాద్యతగల పౌరులుగా తీర్చి దిద్దాలాన్నారు.





# జనగామలో పోలీస్ వర్సెస్ అడ్వకేట్స్...





**పోలీసుల తీరు మారాలి**

**ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డి**

**విధినిర్వహణలో పోలీసులకు సహకరించాలి.. నూతన సీఐ దామోదర్ రెడ్డి**

**సమన్వయంతో వ్యవహరించాల్సిన సమయం ఇది**

జనగామ, ఆగస్టు 9: (రోమింగ్ న్యూస్) జనగామలో పోలీసులకు న్యాయవాదులకు మధ్య తలెత్తిన వివాదం న్యాయవాదుల నిరసనలు దీక్షలు విధుల బహిష్కరణ కు దారితీయగా మరోవైపు పరిస్థితి చేయి దాటకముందే ముందు చూపుగా జనగామ లో కానిస్టేబుల్, ఎస్ఐ, సిఐ లను బుధవారమే ఆగమేఘాల మీద బదిలీ చేశారు. అయినప్పటికీ న్యాయవాదులు శుక్రవారం కూడా కోర్టు విధులను బహిష్కరిస్తూ నిరసన దీక్షలు చేపట్టారు. న్యాయవాద దంపతులపై అ కారణంగా పోలీసులు దాడి చేశారని న్యాయవాదులు ఆగ్రహిస్తుండగా మరోవైపు విధి నిర్వహనలో ఉన్న పోలీసులకు ఆటంకం కలిగిస్తూ పోలీసులనే దుర్భాషలాడుతూ న్యాయవాదులు బెదిరించారని పోలీసులు పేర్కొంటున్నారు. ఒకరిపై ఒకరు ఆరోపణలు ప్రత్యారోపణలతో పాటు ఫిర్యాదులు కూడా చేసుకోవడంతో న్యాయవాదుల దంపతులపై పోలీసుల కేసు నమోదు చేయగా మరోవైపు న్యాయవాదులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులపై కూడా కేసు నమోదు జరిగినట్టు చెబుతున్నారు. ఇలా ఇరువురిపై కేసులు నమోదు కావడంతో ఒకరిపై మరొకరు తప్పు మీది అంటే మీదే అంటూ ఫిర్యాదులు చేయడంతో జనగామలో న్యాయవాదులు, పోలీసులు మధ్య పరిస్థితి బస్తీమే సవాల్ గా మారినట్టు విశ్లేషకులు పేర్కొంటున్నారు. జనగామ జిల్లాలో ఈ విషయంపై ప్రజల మధ్య ఆసక్తికరంగా చర్చలు జరుగుతున్నాయి



జనగామలో తన క్లైంటుకు అన్యాయం జరుగుతుందని పోలీస్ స్టేషన్కు వెళ్లిన జనగామ కు చెందిన నవనీత రావు, కవిత అడ్వకేట్ దంపతులపై ఇటీవల దాడి చేసిన ఎస్సై తిరుపతి, సిఐ రఘుపతి రెడ్డి ఇతర పోలీసులను కేవలం బదిలీ చేయడమే కాదు సస్పెండ్ చేయాలని న్యాయవాదులు పట్టుబడుతున్నారు. ఈ క్రమంలో వారు శుక్రవారం కూడా కొనసాగించిన నిరసన దీక్షలో వారికి సంఘీభావం ప్రకటిస్తూ జనగామ ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఆరుట్ల దశమంత రెడ్డి తదితర పలువురు ప్రముఖులు మద్దతు తెలిపారు. న్యాయవాద దంపతులపై తప్పులు ఉంటే కేసులు నమోదు చేయాలని అంతేగాని విచక్షణారహితంగా దాడి చేయడం అమానుషం అనేది ఈ విషయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్ల రాజేశ్వర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పాలనలో గత కొన్ని నెలలుగా పోలీసుల వైఖరి ప్రజా వ్యతిరేకంగా ఉంటుందని ఇది తగదు అంటూ తనపైనే పోలీసులు అక్రమంగా ఎఫ్ఐఆర్ నమోదు చేశారని ఇక సామాన్యుల పరిస్థితి ఏంటి అంటూ ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో పోలీసుల తీరు మారాలని ఆయన హితవు పలికారు. మరోవైపు పని ఒత్తిడిలో ఉన్న పోలీసులను ఇబ్బంది పెడుతూ , తమ స్వార్ధ ప్రయోజనాల కోసం ప్రముఖులము అని చెప్పుకుంటూ కొంతమంది తమ విధులకు ఆటంకం కలిగిస్తున్నారని పోలీసులు పేర్కొంటున్నారు. ఈ క్రమంలో కొంత కఠినంగా వివరించాల్సి ఉంటుందని అంతేగా నీ తమకు ఎవరిపై ఎలాంటి వ్యక్తిగత ద్వేషాలు ఉండవని పోలీస్ అధికారులు చెబుతున్నారు .
ఏదేమైనా తప్పంతా పోలీసులదే అంటూ న్యాయవాదులు, కాదు తమ విధులనే వారు ఆటంకపరిచారని పోలీసులు ఇలా ఒకరిపై మరొకరు ఆరోపణలు చేసుకోగా ఇటు పోలీసులపై అటు న్యాయవాదులపై ఇరువురిపై పోలీస్ కేసులు నమోదు కాగా అసలు తప్పు ఎవరిదో తెలియక పలువురు పది రకాల అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా సమాజంలో సభ్యతను సంస్కారాలను నేర్పాల్సిన ఉన్నతమైన స్థానంలో ఉన్న ప్రతి ఒక్కరు కూడా సంయమనాన్ని పాటిస్తూ, పరిస్థితులు గమనిస్తూ, సమాజ హితాన్ని దృష్టిలో ఉంచుకొని పెద్ద మనసుతో వ్యవహరించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఆవేశాలకు, అనాలోచిత నిర్ణయాలకు, అహానికి తావు ఇవ్వకుండా శాంతి భద్రతలను కాపాడుతూ ముందుకు వెళ్లాల్సిన సమయం ఇది. సమయాన్ని బట్టి తగ్గితే ఇది తమకు అవమానమని ఎవరు కూడా భావించాల్సిన అవసరం లేదు. ఎవరికి వారు తాము సమాజ శ్రేయస్సు కొరకు ఉన్నామని మర్చిపోకుండా వ్యక్తిగత ప్రతిష్ట లకు తావు ఇవ్వకుండా సోదర భావంతో మెలిగితే అనేక సమస్యలకు అసలు ఆస్కారమే ఉండదు. ఇది అందరికీ తెలిసిన సత్యమే అయినా ఆచరణలో లోపాలు ఉండడం వల్లనే చిన్న చిన్న సమస్యలు పెద్దగా రూపాంతరం చెందుతున్నాయి. తప్పు ఎవరిదైనా ప్రజలకు మనం ఎలాంటి సందేశం ఇస్తున్నాము అన్న విషయాలను కూడా మనం గమనించుకోవాల్సిన ఆవశ్యకత ఉంది ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎస్ఐ తిరుపతి, సిఐ రఘుపతి రెడ్డి లతోపాటు మరో కానిస్టేబుల్ పై బదిలీ వేటు పడగా, మరోవైపు జనగామ లో నూతన సిఐగా పి. దామోదర్ రెడ్డి శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. ప్రజాసేవలో తలమునకలై ఉండే పోలీసులకు శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు ప్రజలు సహకరించాలని అన్నారు . నూతన శుక్రవారం బాధ్యతలను స్వీకరించిన నూతన సీఐ దామోదర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలుపుతూ ఆహ్వానించారు

**సుప్రీంతో లాపతా లేడీస్ చిత్ర ప్రదర్శన**
**అమీర్ ఖాన్ రాకతో సిజెఐ సరదా వ్యాఖ్యలు**

న్యూఢిల్లీ,ఆగస్ట్9(ఆర్ఎన్ఎ): దేశ అత్యున్నత న్యాయస్థానం శుక్రవారం మరో అరుదైన సందర్భానికి వేదికైంది. బాలీవుడ్ చిత్రం 'లాపతా లేడీస్'ను శుక్రవారం సుప్రీంకోర్టులో ప్రదర్శించడమే అందుకు కారణం. సాయంత్రం 4.15 గంటల నుంచి ఈ సినిమా ప్రదర్శన ప్రారంభమైంది. ఈ సందర్భంగా ప్రముఖ నటుడు ఆమిర్ ఖాన్, ఆ చిత్ర దర్శకురాలు కిరణ్ రావ్ ఆ సినిమాను వీక్షించేందుకు సుప్రీంకోర్టుకు వచ్చారు.
ఈ సందర్భంగా ఆమిర్ వస్తున్నట్లు ప్రకటించిన సందర్భంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై. చంద్రచూడ్ సరదా వ్యాఖ్యలు చేశారు. కోర్టులో తొక్కిసలాట తరహా పరిస్థితిని నేను కోరుకోను. కానీ ఈరోజు ఇక్కడ ఆమిర్ ఉన్నారు..అంటూ చమత్కరించారు. ఈ సినిమాను సీజేఐ, ఇతర న్యాయమూర్తులు, వారి కుటుంబాలు, ఇతర సిబ్బంది వీక్షించారు. తన చిత్రాలతో సామాజిక అంశాలను లేవనెత్తే ఆమిర్ సొంత బ్యానర్పై 'లాపతా లేడీస్ తెరకెక్కిన విషయం తెలిసిందే. 2001లో గ్రామీణ ప్రాంతానికి చెందిన ఇద్దరు యువ వధువులు రైలు ప్రయాణంలో తప్పిపోయిన సంఘటన ఇతివృత్తంగా దీన్ని తెరకెక్కించారు. లింగ సమానత్వాన్ని చాటిచెప్పే ఈ కామెడీ డ్రామా ఫిల్మ్.. ఈ ఏడాది మార్చిలో విడుదలై సినీ ప్రముఖులు, విమర్శకుల ప్రశంసలు దక్కించుకుంది. బాక్సాఫీస్ వద్ద మిశ్రమ స్పందనలకే పరిమితమైనా ఓటీటీలో సినిమాకు మంచి ఆదరణ లభిస్తోంది. అంతేకాకుండా విడుదలకు ముందుగానే సెప్టెంబరు 8న ఈ సినిమాను ప్రతిష్ఠాత్మక టోరంటో ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ (టీఐఎఫ్ఎఫ్) వేడుకలో ప్రదర్శించారు. ఈ వినోదభరితమైన చిత్రంలో నితాన్షీ గోయల్, ప్రతిభా రంతా, స్పర్శ్ శ్రీవాస్తవ, ఛాయా కదమ్, రవికిషన్ కీలక పాత్రలు పోషించారు.

---

**నచ్చిన దుస్తులు ధరించే అవకాశం ఉండాలి**
**కాలేజీ క్యాంపస్లో హిజాబ్, బుర్ఖా, నిఖాబ్ నిషేధం సరికాదు**
**చెంబూరు కళాశాల ఉత్తర్వులపై స్టే విధించిన సుప్రీం**

న్యూఢిల్లీ,ఆగస్ట్9(ఆర్ఎన్ఎ):కాలేజీ క్యాంపస్లో హిజాబ్, బుర్ఖా, నిఖాబ్ ధరించకూడదంటూ చెంబూరు కళాశాల జారీ చేసిన సర్క్యులర్పై సర్వోన్నత న్యాయస్థానం శుక్రవారం స్టే విధించింది. ముంబయిలోని ఎన్జి ఆచార్య, డికె మరాఠే కాలేజీకి చెందిన ముస్లిం విద్యార్థినులు దాఖలు చేసిన పటిషన్పై శుక్రవారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా కళాశాల విధించిన షరతులపై జస్టిస్ సంజీవ్ఖన్నా, సంజరుకుమార్ ధర్మాసనం ఆశ్చర్యం వ్యక్తం చేసింది. కాలేజీ యాజమాన్యం వాదనలపై జస్టిస్ సంజీవ్ఖన్నా ప్రశ్నలు లేవనెత్తారు. విద్యార్థుల పేర్లు మతాన్ని బహిర్గతం చేయడం లేదా నెంబర్స్ ద్వారా వారిని గుర్తించమని అడుగుతారా? అంటూ జస్టిస్ సంజరుకుమార్ ప్రశ్నించారు. కాలేజీ తరపు సీనియర్ న్యాయవాది మాధవి దివాన్ వాదనలు వినిపిస్తూ ఇది ప్రైవేట్ సంస్థ అని చెప్పగా.. కాలేజీ ఎప్పటి నుంచి పని చేస్తుందని జస్టిస్ సంజరుకుమార్ ప్రశ్నించారు. 2008 నుంచి కళాశాల ఉనికిలో ఉందని చెప్పగా.. ఇన్నాళ్లు మీరు ఎందుకు సూచనలు చేయలేదు? మతాన్ని అకస్మాత్తుగా గుర్తించారా? ఏళ్ల తర్వాత ఇలాంటి సూచనలు చేయడం దురదృష్టకరమని.. తిలకం ధరించిన వారిని సైతం అనుమతించబోమని చెబుతారా? అంటూ జస్టిస్ ఖన్నా న్యాయవాదిని ప్రశ్నించారు. కాగా, 441 మంది ముస్లిం విద్యార్థులు కళాశాలకు సంతోషంగా హాజరవుతు న్నారని.. కొందరు మాత్రమే అభ్యంతరం వ్యక్తం చేశారని తెలిపారు. అయితే నచ్చిన దుస్తులు
ధరించేందుకు విద్యార్థులకు అవకాశం ఉండాలని న్యాయస్థానం తెలిపింది. ఈ విషయంలో స్పందన చెప్పాలని ముంబయి ఎడ్యుకేషన్ సొసైటీని సుప్రీంకోర్టు కోరింది. ఈమేరకు కళాశాలకు నోటీసులు జారీ చేసింది. కేసు విచారణను నవంబర్కి వాయిదా వేసింది. స్టే ఆర్డర్ను ఎవరూ దుర్వినియోగం చేయొద్దని బెంచ్ స్పష్టం చేసింది. ఆర్డర్లో సవరణలు కోరేందుకు కళాశాల అధికారులకు అనుమతి ఇచ్చింది.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
శనివారం
10 ఆగస్టు
2024





# ఘనంగా ఆదివాసీ దినోత్సవం

## ఆదివాసీలది ప్రాచీన సంస్కృతి

## దీని పరిరక్షణకు ప్రభుత్వం కృషి

## స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వెల్లడి



హైదరాబాద్,ఆగస్ట్ 9 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఘనంగా వేడుకలను నిర్వహించింది. హైదరాబాదులోని బంజారాహిల్స్ లో ఉన్న కుమ్రం భీమ్ ఆదివాసి భవన్ లో జరిగిన ఈ వేడుకలలో ముఖ్య అతిథులుగా శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్,పంచాయితీరాజ్ శాఖామాత్యులు దనసరి అనసూయ సీతక్క పాల్గొన్నారు. కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో నివసిస్తున్న ఆదివాసులది ప్రత్యేకమైన సంస్కృతి అని, ఈ సంస్కృతి పరిరక్షణకు ప్రస్తుత ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తున్నదని కొనియాడారు. సీతక్క మాట్లాడుతూ 'ఆదివాసీ సంస్కృతి ప్రత్యేకమైనది, ప్రాచీనమైనది, శాస్త్రీయ మైనదని, ఒకప్పుడు ధనికులు చీదరించుకున్న ఆదివాసీ సంస్కృతే ఇప్పుడు శాస్త్రీయమైనదని, ఆరోగ్యకరమైనదని పాటిస్తున్నారు. ఉదాహరణగా ఇప్ప పువ్వులను తీసుకుంటే... ఇప్ప పువ్వు, కాయల నుంచి ఎన్నో రకాల ఆహార పదార్థాలు, నూనెలు, చివరికి కల్లును కూడా ఆదివాసీలు తయారు చేసుకుంటారు. కాబట్టి ఇప్ప పువ్వుల చెట్టు వంటి ఎన్నో రకాల చెట్లను ఆదివాసీలు కొట్టక అటవీ సంరక్షణ చేస్తుంటారు. ఇలాంటి ఆదివాసీ జీవనమే నాగరిక ప్రజలకు కూడా ఆదర్శం, ఆచరణీయం' అన్నారు. వేడుకలలో భాగంగా రాష్ట్రంలోని ప్రధాన తెగలకు చెందిన ఆదివాసీ కళాకారులు తమ ఆటపాటలతో అతిథులను ఆహ్వానం పలికారు. అనంతరం అతిథులు సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద, కుమ్రం భీమ్, రాంజీ గోండ్ విగ్రహాల వద్ద పూజలు చేశారు. ఆ తరువాత ఆదివాసీ భవన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఆదివాసీ ఉత్పత్తులు, హస్తకళలను



తిలకించి కొన్ని కళాఖండాలను కొనుగోలు చేశారు. కార్యక్రమాలలో భాగంగా అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థినీ విద్యార్థులు, ఆటగాళ్లు, కుటీర పరిశ్రమల బృందాలను అతిథులు సన్మానించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు జాటోత్ రాంచందర్ నాయక్, డాక్టర్ మురళీ నాయక్ భూక్యా (మహబూబాబాద్), బెల్లయ్య నాయక్, ట్రైకార్ ఛైర్మన్, డా ఎ.శరత్, గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కె. సీతాలక్ష్మి, సెక్రటరీ, గురుకులం, ఇతర ఉన్నతాధికారులు, ప్రభుత్వ ప్రతినిధులు, కుల పెద్దలు, మేడారం జాతర పూజార్ల సంఘం అధ్యక్షులు దిద్దబోయిన జగ్గారావు బృందం తదితరులు పాల్గొన్నారు. అతిథులకు ఆదివాసీ వంటకాలతో విందు భోజనం ఏర్పాటు చేశారు.

# పెన్షన్ డబ్బుల కోసం గొడవ

## తల్లికి ఉరేసి చంపిన కిరాతక కొడుకు

మెదక్,ఆగస్ట్ 9 : పింఛన్ డబ్బుల కోసం కన్నతల్లినే ఓ దుర్మార్గపు కొడుకు కడతేర్చాడు. ఈ సంఘటన మెదక్ జిల్లా నిజాంపేట మండల కేంద్రంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నిజాంపేటకు చెందిన రామచంద్రం గత కొన్ని ఏండ్లుగా మద్యానికి బానిసై డబ్బుల కోసం ఇంట్లో తరుచూ గొడవ పడుతుండేవాడు. ఈ క్రమంలో గురువారం రాత్రి పింఛన్ డబ్బులు ఇవ్వాలని తల్లి దుర్గవ్వ(70)తో రామచంద్రం గొడవపడ్డాడు. మద్యం మత్తులో చున్నీతో తల్లి మెడకు ఉరివేసి హత్య చేశాడు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. సంఘటన స్థలానికి రామాయంపేట సీఐ వెంకటరాజగౌడ్, ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి చేరుకొని నిందితుడుని అదుపులోకి తీసుకున్నారు. మృతురాలు కూతురు విజయ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామాయంపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

# నీట్-పీజీ పరీక్షను వాయిదా కుదరదు

## వాయిదా పిటిషన్లను తిరస్కరించిన సుప్రీం

న్యూఢిల్లీ,ఆగస్ట్ 9 : నీట్-పీజీ పరీక్షను వాయిదా వేసేందుకు సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఈ పరీక్షను వాయిదా వేసి విద్యార్థుల జీవితాలను ప్రమాదంలోకి నెట్టలేమని వ్యాఖ్యానించింది. దేశంలో వైద్య విద్య పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సుల్లో చేరేందుకు ఈ ప్రవేశ పరీక్షను నిర్వహిస్తారు. ఈ తీర్పుతో షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 11న ఆదివారం ఈ పరీక్ష జరగనుంది. గత ఏడేళ్లుగా నీట్ పీజీ పరీక్షను నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ నిర్వహిస్తోంది. ఇప్పటివరకు పేపర్ లీకేజీ ఆరోపణలు రాలేదు. అయితే, నీట్-యూజీ 2024 పరీక్షపై దేశ వ్యాప్తంగా తీవ్ర అభ్యంతరం వ్యక్తం కావడంతో, ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా నీట్ పీజీ పరీక్షను కేంద్రం వాయిదా వేసింది. దేశవ్యాప్తంగా 185 నగరాల్లో ఆగస్టు 11న కంప్యూటర్ ఆధారిత విధానంలో రెండు షిఫ్టుల్లో పరీక్ష నిర్వహించనున్నారు. ఈ పరీక్ష ఆధారంగా మెడికల్ పీజీ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు.

# అంటువ్యాధులతో అప్రమత్తం

భద్రాచలం,ఆగస్ట్ 9 : వర్షాకాలంలో అంటు వ్యాధులు ప్రబలుతున్నాయని వాటి బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని జిల్లా వైద్యాధికారి ప్రజలు, విద్యార్థులకు సూచించారు. పట్టణంలో వరదనీటితో బురదమయంగా మారింది. వ్యాధులు, వారికి అందుతున్న వైద్య వివరాలను అడిగి తెలుసుకోవడంతో పాటు ప్రజలకు సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోగాలు ప్రబలే కాలం అయినందున అందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. అన్నపురెడ్డిపల్లిలోని కస్తూర్బా, గిరిజన బాలికల వసతిగృహాలను డీఎంహెచ్ఓ పరిశీలించి, విద్యార్థులకు పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.

# ప్రజల భద్రత, రక్షణకు అధిక ప్రాధాన్యం

## బంగ్లాదేశ్ పరిణామాల నేపథ్యంలో హైదరాబాద్‌లో నిఘా

## తెలంగాణ డీజీపీ జితేందర్

హైదరాబాద్,ఆగస్ట్ 9 : ప్రజల భద్రత, రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని తెలంగాణ డీజీపీ జితేందర్ అన్నారు. రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో, డేటా సెక్యూరిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'హ్యాకథాన్-2024' కార్యక్రమాన్ని డీజీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 'ప్రస్తుతం డిజిటల్ సైబర్ సెక్యూరిటీ ప్రధానమైనదిగా మారింది. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఏర్పాటైనప్పటి నుంచి చాలా కేసులను ఛేదించాం. సైబర్ నేరగాళ్ల నుంచి ప్రజలకు తిరిగి నగదు చెల్లింపులు చేశాం. గత ఏడాదిలో సైబర్ క్రైమ్ వల్ల డబ్బు కోల్పోయిన బాధితులకు రూ.150 కోట్లను సైబర్ సెక్యూరిటీ బ్యూరో ద్వారా తిరిగి అందజేశాం. ఈ హ్యాకథాన్‌లో దేశ విదేశాల నుంచి సుమారు 10వేల మంది పాల్గొనడం సంతోషంగా ఉంది. భవిష్యత్‌లోనూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తాం' అని డీజీపీ చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్, ఇతర అధికారులు పాల్గొన్నారు. బంగ్లాదేశ్‌లో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో హైదరాబాద్‌లో నిఘా పెట్టామని తెలంగాణ డీజీపీ జితేందర్ తెలిపారు. నగరానికి అక్రమంగా వస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు. హైదరాబాద్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు. నగరంలోని బంగ్లాదేశీయులపై నిఘా ఉంచామని.. కేంద్ర నిఘా వర్గాల హెచ్చరికల ప్రకారం చర్యలు చేపడతామన్నారు. ఎలాంటి పరిణామాలనైనా ఎదుర్కొనేందుదుకు తెలంగాణ పోలీసు శాఖ సిద్ధంగా ఉందని డీజీపీ చెప్పారు.

# బంగ్లా హింసాకాండలో హిదువులు బలిపశువులు ..!

దేశ విభజన గాయాలు ఇంకా వెన్నాడుతూనే ఉన్నాయి. దేశం ముక్కలయినా..హిందువులకు రక్షణ లేకుండా పోయింది. తాజాగా బంగ్లాదేశ్ ఘటనలు తీవ్ర వేదనను మిగిల్చాయి. రిజర్వేషన్ల ఆందోళన కాస్తా హిందువుల ఊచకోతకు కారణమయ్యిందన్న వార్తలు ఆందోళ కలిగిస్తున్నాయి. అక్కడ జరిగిన హింసా కాండకు సంబంధించిన వీడియోలు గగుర్పొడిచే విధంగా ఉన్నాయి. పనిగట్టుకుని, వెంటాడి హిందువులను ఊచకోతలకు గురి చేశారు. ఉరేశారు. కాళూచేతులు కట్టేసి క్రూరంగా హింసించి చంపిన వీడియోలు భయోత్పాతాన్ని కలిగిస్తున్నాయి.పాకిస్థాన్ ఏర్పడినప్పుడు సైతం ఇదే రకంగా అక్కడ ఉంటున్న హిందువు లను ఊచకోతకు గురిచేశారు. భారత్ నుంచి రైళ్లల్లో ప్రయాణికులు వెళితే పాక్ భూభాగం నుంచి వచ్చిన రైల్‌ల్లోశవాల గుట్టలు వచ్చాయి. అఫ్ఘాన్‌లో కూడా ఇటీవల తాలిబన్ల వశం అయ్యాక హిందువులను ఊచకోతకు గురిచేశారు. బతుకు జీవుడా అంటూ ఎంతోమంది భారత్‌కు పారిపోయి వచ్చారు. భారత్‌లో ఏ చిన్న సంఘటన జరిగినా అరిచి గీపెట్టే ప్రతిపక్షాలు ఇప్పుడు బంగ్లాలో జరుగుతున్న ఊచకోతలపై నోరు మెదపడం లేదు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న వేళ ఈ ఘటనలపై చర్చించి, గట్టి హెచ్చరికలు చేయాల్సిన పాలకులు కూడా మిన్నకుండి పోయారు. ప్రపంచంలో ఎక్కడ ఏమి జరిగినా హిందువులు బలవుతున్నారు. నిజానికి ఇవాళ బంగ్లా ఇలా ఉందంటే దానికి భారత్ కారణం. ఆ దేశానికి స్వాతంత్ర్యం ఇప్పించిన ఘన భారత్‌ది. ఆనాడు ఎలాంటి స్వలాభాపేక్ష లేకుండా పోరాడి, బంగ్లాను విముక్తం చేసిన ఘనత భారత్‌ది. కానీ ఆ కృతజ్ఞత లేకుండా అక్కడి మెజార్టీ ప్రజలు మైనార్టీ హిందువులను ఊచకోతలకు గురి చేశారు. ఇళ్లను లూటీ చేశారు. ఆలయాలు ధ్వసం చేశారు. ఇది ఇప్పటికిప్పుడు జరిగింది కాదు. ఆదినుంచీ అక్కడ ఇదే జరుగుతోంది. ప్రజా ప్రభుత్వాన్ని కూల్చిన ఉగ్రమూకలు..హిందువులను ఊచకోతకు గురి చేస్తున్నా పట్టించుకోక పోవడం దారుణం. అక్కడి పాలకులు కూడా నోరు మెదపడం లేదు. తాజాగా ఈ ఘటనలపై హైదరాబాద్ ఎంపి అసదుద్దీన్ సోషల్ మీడియాలో స్పందన చూపారు. అక్కడి మైనార్టీలపై దాడులను ఖండించారు. విపక్ష నేత రాహుల్ సహా, అఖిలేశ్ యాదవ్ తదితర నేతలు నోరుమెదపడం లేదు. ప్రధాని మోడీ కూడా కనీసం పార్లమెంటులో ప్రకటన చేయడం లేదు. పారిపోయి వచ్చిన హసీనాకు మాత్రం ఆశ్రయం కల్పించారు. బంగ్లాదేశ్‌లో షేక్ హసీనా ప్రభుత్వం పడిపోయిన తర్వాత చెలరేగిన హింసలో 232 మంది ప్రాణాలు కోల్పోయారనీ,జులై రెండోవారం నుంచి చూస్తే మొత్తం మృతుల సంఖ్య 560 ఉంటుందని మీడియా నివేదిక ఒకటి వెలువడింది. దోపిడీలు, లూటీలు జరగవచ్చనే ఆందోళనతో బంగ్లాదేశ్ వాసులకు కంటినిండా నిద్ర కరవయ్యింది. ఏటీఎంలలో, బ్యాంకుల్లో నగదు లభ్యం కావట్లేదు. బంగ్లాదేశ్‌లో హింసకు తెరపడాలని అమెరికా కాంగ్రెస్‌లో భారతీయ అమెరికన్ సభ్యులు- రో ఖన్నా, రాజా కృష్ణమూర్తి విజ్ఞప్తి చేశారు. కల్లోలిత దేశంలో హిందువులు సహా మైనారిటీలపై దాడుల్ని పలువురు ప్రముఖులు ఖండించారు. ఆ దేశంలో ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి సిద్ధమని అమెరికా ప్రకటించింది. నిజానికి అక్కడ హిందువుల ఊచకోతపై పార్లమెంటులో చర్చించాల్సిన అవసరం ఉంది. బంగ్లాకు కూడా గట్టి హెచ్చరికలను పంపాలి. అధికార పగ్గాలు చేపట్టిన నోబెల్ గ్రహీత యూనస్ మైనార్టీ హిందువుల రక్షణకు పూనుకోవాలి. ఈ మేరకు అతని నుండి హామీని పొందగలగాలి. అక్కడి పరిస్థితిపై భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్.జైశంకర్‌తో బ్రిటన్ విదేశాంగ మంత్రి డేవిడ్ లామీ గురువారం ఫోన్‌లో చర్చించారు. శరణార్థుల ముసుగులో జిహాదీలెవరూ భారత్‌లోకి రాకుండా చూడాలని, హిందువులకు ఆ దేశంలో రక్షణ కల్పించాలని విశ్వహిందూ పరిషత్ విజ్ఞప్తిచేసింది. బంగ్లాదేశ్ సరిహద్దు వద్ద కాపలాకు సైన్యంతో కలిసి పనిచేయడానికి వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్ కార్యకర్తలు సిద్ధమని తెలిపింది. బంగ్లాదేశ్‌లో మైనారిటీలపై దాడుల్ని ఏఐఎంఐఎం పార్టీ అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ ఖండించారు. ఆ ఘటనలు ఆందోళనకరమని 'ఎక్స్'లో పేర్కొన్నారు. ఈ క్రమంలో అక్కడ శాంతి భద్రతల పునరుద్దరణకు తాత్కాలిక ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. నోబెల్ బహుమతి గ్రహీత ప్రొఫెసర్ మహ్మద్ యూనస్ నేతృత్వంలో 17మందితో బంగ్లాదేశ్‌లో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడింది.బంగ్లాదేశ్‌లో శాంతిని పునరుద్ధరించడం, వారాల తరబడి హింస కొనసాగిన నేపథ్యంలో తాజాగా ఎన్నికలకు సిద్ధమవడం ప్రస్తుతం యూనస్ ముందున్న కీలకమైన సవాళ్లు. ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్లపై తలెత్తిన ఆందోళనలు, నిరసనలతో షేక్ హసీనా ప్రభుత్వం పతనమైన మూడు రోజుల వ్యవధిలో కొత్త ప్రభుత్వం ఏర్పడింది. రాజ్యాంగాన్ని పరిక్షిస్తానని, నిజాయితీగా తన విధులను నిర్వర్తిస్తానని యూనస్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. పౌరుల భద్రతకు హామీ కల్పించే ప్రభుత్వాన్ని అందిస్తామని అన్నారు. ఇదే సందర్భంలో మైనార్టీలకు భద్రతతో పాటు భరోసా కల్పించాల్సి ఉంది. భవిష్యత్ నిర్మాణంలో మహిళల పాత్ర ఎనలేనిదని యూనస్ నొక్కిచెప్పారు.తాత్కాలిక ప్రభుత్వ అధినేతగా ప్రమాణ స్వీకారం చేసిన యూనస్‌కు ప్రధాని మోడీ అభినందనలు తెలిపారు. త్వరలోనే బంగ్లాదేశ్‌లో సాధారణ పరిస్థితులు నెలకొనగలవన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.అయితే ఇదే సందర్భం లో అక్కడ హిందువుల ఊచకోత గురించి ప్రస్తావించి ఉంటే బాగుండేది. నిజానికి మనదేశంలో నాయకులు ఎక్కడ హిందువులపై ఊచకోతలు జరిగినా స్పందించిన దాఖలాలు లేవు. ఇతరత్రా ఏమి జరిగినా చిర్రున లేస్తారు. మనదేశంలో ఒకప్పుడు భాగమైన తూర్పు బెంగాల్ ఇప్పుడు బంగ్లాదేశ్‌గా అవతరించింది. అది కూడా మన పుణ్యాననే. ఇలాంటి దేశంలో ఉన్న హిందువులను ఏరివేయడం అన్నది ఓ క్రమపద్ధతిలో సాగుతోంది. తాజాగా అక్కడ జరిగిన హింసా ఘటనపై జగ్గీవాసుదేవ్ కూడా తీవ్రంగానే స్పందించారు. అక్కడి హిందువుల రక్షణకు చర్యలు తీసుకోవా లని కోరారు. అయినా ప్రభుత్వంలో చలనం కానరాలేదు.

# వివేకవం ఉంటే రాణించవచ్చు

తిరుమల,ఆగస్ట్9 : మనిషి ధనవంతుడే కావచ్చు, విద్యావంతుడే కావచ్చు, సర్వాంగ సుందరుడే కావచ్చు కాని బుద్ధిమంతుడు కాకపోతే ఆ ధనం, విద్య, సౌందర్యం ఎందుకూ కొరగావు. బుద్ధిమంతుడు అంటే ఏకసంథాగ్రాహి, మహామేధావి అని కాదు- సద్బుద్ధి కలవాడని అర్థం. సద్బుద్ధి అంటే వివేకంతో కూడిన బుద్ధిశక్తి. మంచీచెడుల మధ్య తేడా తెలియడమే వివేకం. మనిషికి బుద్ధిశక్తి ఉన్నా వివేకం లేకపోతే అది వక్రమార్గం పడుతుంది. మనిషికి గొప్ప తెలివితేటలు లేకపోయినా పెద్దగా ఇబ్బంది లేదు కాని దుర్బుద్ధి ఉంటే చాలా ప్రమాదకరం. మనిషి ఎదిగినా, దిగజారినా, పేరు ప్రఖ్యాతులు గడించినా, అపఖ్యాతి మూటకట్టుకున్నా- అదంతా బుద్ధి మహిమే. ఇహపరాలు రెండూ బుద్ధి చేతుల్లోనే ఉంటాయి. సద్బుద్ధి ఉంటే మంచి స్నేహితులు, శీల సంపద, గౌరవ మర్యాదలు, సత్సంబంధాలు, మనోనిర్మలత, ఆత్మవివేచన కలిగి ఉంటారు. దుర్బుద్ధి ఉంటే కపటత్వం, అసూయాద్వేషం, అసహనాలు ఆవరిస్తాయి. మనిషి దేహాంగాలన్నీ దివ్యంగా పనిచేస్తున్నా, బుద్ధి ఒక్కటి వక్రంగా పనిచేస్తే చాలు- జీవితం పతనమవుతుంది.

# నరేందర్ ఇంట్లో సోదాల్లో భారీగా నగదు లభ్యం

## ఇంట్లో రూ.2.93 కోట్ల నగదును స్వాధీనం

## అత్యధికంగా నగదు పట్టుబడ్డ కేసుగా గుర్తింపు

నిజామాబాద్,ఆగస్ట్9 : ఎసిబి వలలో భారీ తిమింగలం పట్టుబడింది. రాష్ట్ర చరిత్రలోనే అత్యధిక నగదు స్వాధీనం చేసుకున్న కేసుగా అధికారులు అభివర్ణించారు. దీంతో నిందితుడు ఏమేరకు ఆస్తిపాస్తులను వెనకేసుకొచ్చాడో ఇట్టే అర్థమవుతుంది. ఈ కేసుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే.. నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో రెవెన్యూ అధికారి నరేందర్ ఇంట్లో శుక్రవారం తెల్లవారుజామున ఎసిబి అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంట్లో రూ.2.93 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఆయన బ్యాంకు ఖాతాలో మరో కోటి రూపాయలు ఉన్నట్టు గుర్తించారు. 50 లక్షల రూపాయల విలువైన బంగారు ఆభరణాలతో పాటు విలువైన 17 ఆస్తి పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ.6.07 కోట్ల రూపాయలుగా ఎసిబి అధికారులు అంచనా వేశారు. రాష్ట్ర చరిత్రలోనే ఇది అత్యధిక నగదు స్వాధీనం చేసుకున్న కేసుగా ఎసిబి అధికారులు పేర్కొంటున్నారు. ఎసిబి డిఎస్‌పి నేతృత్వంలో శుక్రవారం తెల్లవారుజామున నగరంలోని వినాయక్‌నగర్‌లో నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో రెవెన్యూ అధికారి నరేందర్ ఇంటికి వెళ్లి సోదాలు మొదలుపెట్టారు. అదే సమయంలో మూడుచోట్ల ఎసిబి అధికారులు తనిఖీలు చేశారు. ఆయా సోదాల్లో భాగంగా ఆయన ఇంట్లో భారీగా నగదు లభ్యం కావడంతో కౌంటింగ్ మిషన్‌లను అప్పటికప్పుడు తెప్పించి నగదును లెక్కించారు. నగదు నిల్వలను చూసి ఎసిబి అధికారులు సైతం నివ్వెరపోయారు. చిన్న చిన్న మూటల్లో 500 రూపాయలను కట్టలు కట్టి ఉన్నాయి. వాటిని స్వాధీనం చేసుకున్నారు. ఆయన ఇంట్లో ఉన్న ఆభరణాలతో పాటు నిజామాబాద్, హైదరాబాద్ ప్రాంతాలలో విలువైన స్థలాలకు సంబంధించి పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న పత్రాల విలువ సుమారు 6 కోట్ల పైచిలుకు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. అలాగే నరేందర్‌తో పాటు ఆయన భార్య, తల్లి బ్యాంకు ఖాతాల్లోనూ కోటి రూపాయలు సైతం గుర్తించారు. నిందితుడు నరేందర్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. నరేందర్ మున్సిపాలిటీలో క్లర్క్‌గా ప్రస్థానం మొదలుపెట్టి రెవెన్యూ అధికారిగా 20 ఏళ్లుగా పాతుకుపోయి పని చేస్తున్నాడు. గతంలోనూ అధికారులు నరేందర్ అక్రమాలను గుర్తించి ఒక్కసారి సస్పెండ్ చేశారు. తాజా దాడులు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించాయి.

# తీహార్ జైలు నుంచి సిసోడియా విడుదల

## ఘనంగా స్వాగతం పలికిన ఆప్ మంత్రి అతిషి

న్యూఢిల్లీ,ఆగస్ట్ 9 : ఆమ్ ఆద్మీ పార్టీ సీనియర్ నేత మనీష్ సిసోడియా శుక్రవారం సాయంత్రం ఢిల్లీలోని తిహార్ జైలు నుంచి విడుదలయ్యారు. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఆయన 17 నెలలుగా జైలు శిక్ష అనుభవిస్తున్నారు. సుప్రీం కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో ఆయన్ని పోలీసులు విడుదల చేశారు. సిసోడియా బయటకి రాగానే ఆప్ మంత్రి అతిషి, ఎంపీ సంజయ్ సింగ్ సహా కార్యకర్తలు స్వాగతం పలికారు. సత్యం గెలిచిందంటూ ఆప్ నేతలు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిసోడియా మాట్లాడుతూ.. తాను బాబాసాహెబ్ అంబేద్కర్‌కి రుణపడి ఉంటానన్నారు. మహనీయుడికి తన రుణం ఎలా చెల్లించాలో అర్థం కావట్లేదని వ్యాఖ్యానించారు. జైలు నుంచి బయటకు రాగానే ఆయన నేరుగా
ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ నివాసానికి బయలుదేరారు. కాగా ఇదే కేసులో కేజ్రీవాల్‌ని ఈడీ, సీబీఐ అరెస్ట్ చేశాయి. ఈడీ కేసులో ఆయనకు బెయిల్ మంజూరు కాగా.. సీబీఐ కేసులో ఇంకా శిక్ష అనుభవిస్తున్నారు. లిక్కర్ స్కాం కేసులో అరెస్టయిన మనీశ్ సిసోడియా బెయిల్ మంజూరు చేస్తూ సుప్రీం కోర్టు ఉత్తర్వులిచ్చింది. రూ.10 లక్షల వ్యక్తిగత పూచీకత్తు, ఆ మొత్తానికి ఇద్దరు షూరిటీలతో ఆయనను విడుదల చేయాలని కోర్టు ఆదేశించింది. బెయిల్ సందర్భంగా ఆయనకు కొన్ని షరతులు విధించింది. సిసోదియా తన పాస్‌పోర్ట్‌ను అప్పగించాలని, సాక్షులను ప్రభావితం చేయకూడదని కోర్టు ఆదేశించింది. సిసోదియాకు బెయిల్ వచ్చిందని తెలిసిన వెంటనే ఢిల్లీ విద్యాశాఖ మంత్రి అతిషి తీవ్ర ఉద్వేగానికి గురయ్యారు. కన్నీళ్లు తెచ్చుకున్నారు. ఆ వీడియో సోషల్ మీడియాలో షేర్ చేయడంతో తెగ వైరల్ అవుతోంది. ఓ స్కూల్‌లో విద్యాశాఖ మంత్రి అతిషి ప్రసంగిస్తున్నారు. ఇంతలో విషయం తెలిసి బాధ పడ్డారు. మాటలు ఆపేసి.. తీవ్ర ఉద్వేగానికి గురయ్యారు. పక్కనున్న వారు మంచినీరు ఇవ్వగా కొన్ని తాగారు. తర్వాత కూడా చాలా బాధ పడుతూ మాట్లాడారు.

# సుంకిశాలకు పూర్తి బాధ్యత కెటిఆర్‌దే

## ఆదరాబాదరగా నాసిరకం నిర్మాణాలు

## కాళేశ్వరం, సుంకిశాలకు తండ్రీకొడుకులదే బాధ్యత

## కాంగ్రెస్ ఎంపి మల్లు రవి ఘాటు విమర్శలు

న్యూఢిల్లీ,ఆగస్ట్ 9 : సుంకిశాల దుర్ఘటనకు కెసిఆర్ ప్రభుత్వానిదే బాధ్యతని కాంగ్రెస్ ఎంపీ మల్లురవి ఆరోపించారు. చేసిందంతా చేసి ఇప్పుడు దొంగ ఏడుపులు ఏడుస్తున్నారని మండిపడ్డారు.ఇటీవల కురిసిన వర్షాలకు వరద నీరు భారీగా చేరి రిటైనింగ్ వాల్ కూలిపోయిందని అన్నారు. నాసిరకంగా ప్రాజెక్టులు కట్టడం వల్ల తెలంగాణకు నష్టం జరిగిందని చెప్పారు. కేటీఆర్ ఇష్టారీతిన తమ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ హయాంలో ఏంచేసినాఅడిగేవారు లేరన్నట్లు వ్యవహరించిన కేటీఆర్ సుంకిశాల దగ్గర పనులు మొదలుపెట్టారని చెప్పారు. కాళేశ్వరం కేసీఆర్, సుంకిశాల విషయంలో కేటీఆర్ బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. 2021లో సుంకిశాల దగ్గర కెటిఆర్ శంకుస్థాపన చేశారని కాంగ్రెస్ ఎంపీ మల్లురవి తెలిపారు. మేఘ ఇంజినీరింగ్ వర్క్స్ కి నిర్మాణ పనులు దక్కాయని చెప్పారు. దీనికి కర్త,కర్మ, క్రియా మొత్తం కేటీఆరే బాధ్యత అని స్పష్టం చేశారు. శుక్రవారం ఢిల్లీ వేదికగా మల్లు రవి మీడియాతో మాట్లాడుతూ... 2021లో పనులు మొదలుపెట్టి, 2023 కి పనులు పూర్తి చేశారని.. కొంతమేర శాతం పనులు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలోనే టెండర్లు, పనులు, నిర్మాణ వ్యయం పెంపువంటి అంశాలు అన్ని జరిగాయని గుర్తుచేశారు. రూ.1400 కోట్లతో మొదలుపెట్టి రూ. 2వేల కోట్లకు పెంచింది కేసీఆర్ ప్రభుత్వమేనని తేల్చిచెప్పారు. కేటీఆర్ మాటలు రాజకీయాల్లో విలువ లేకుండా చేస్తున్నాయని అన్నారు. పెట్టుబడుల ఆకర్షణ కోసం పదేళ్లలో మాజీ సీఎం కేసీఆర్ ఎందుకు విదేశాలకు వెళ్లలేదని ప్రశ్నించారు. కేటీఆర్ మీద నమ్మకం లేకే దావోస్ నుంచి పెట్టుబడులు రాలేదని విమర్శించారు. కేసీఆర్ వెళ్లలేదు కాబట్టే పెట్టుబడిదారులకు నమ్మకం కలగలేదని తేల్చిచెప్పారు. పెట్టుబడిదారులకు నమ్మకం కలిగించేందుకే సీఎం రేవంత్ రెడ్డితోపాటు మంత్రి, అధికారులు అందరూ అమెరికా వెళ్లారని స్పష్టం చేశారు. కానీ బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీష్ రావులు అవాకులు చెవాకులు మాట్లాడటం విస్మయాన్ని కలిగిస్తుందన్నారు. మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, రేవంత్ రెడ్డి సీఎం కాకముందు నుంచే అమెరికాలో ఉన్నారని.. చాలా ప్రాజెక్టుల్లో భాగం అయ్యారని గుర్తుచేశారు.నిర్ణీత సమయంలో ప్రాజెక్టులు ప్రారంభం కాకపోతే అప్పుడు అడగాలి, కానీ బీఆర్ఎస్ నేతలు వ్యక్తిగ తంగా అప్రదిష్టపలు చేయాలని చూస్తున్నారని ఏకిపారేశారు. తెలంగాణ ప్రజలకు మేలు చేయాలనే ఉద్దేశ్యం తో బీఆర్ఎస్ వ్యవహరించడం లేదన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ బీజేపీతో కుమ్మక్కై గులాబీ పార్టీ ఓట్లను బీజేపీకి ఓటు వేయించారని ఆరోపించారు. 8 మంది బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థుల డిపాజిట్లు పోయాయని గుర్తుచేశారు. కేసీఆర్ పార్టీకి నష్టం వచ్చిన కమలం పార్టీని బతికించేలా పనిచేయలేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌ను దెబ్బతీసేందుకే బీజేపీతో కలిసి పనిచేశారని విమర్శించారు. నిర్మాణాత్మక ప్రతిపక్ష పార్టీగా గులాబీ నేతలు వ్యవహరించడం లేదని, తిట్టడం, బద్నాం చేయడంతోనే కేసీఆర్ పార్టీ నేతలు సరిపెట్టుకుంటున్నారని మండిపడ్డారు. సుంకాశీలలో జరిగిన నష్టాన్ని ఆ కాంట్రాక్టర్‌తోనే భర్తీ చేస్తామని స్పష్టం చేశారు. పైసా కూడా వృథా ఖర్చు చేయరాదని తమ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ఎంపీ మల్లు రవి పేర్కొన్నారు.

# పాల బిల్లులు చెల్లించాలంటూ రైతుల ఆందోళన

## జాతీయ రహదారిపై పాల డబ్బాలతో రాస్తారోకో

జనగామ,ఆగస్ట్ 9 : కాంగ్రెస్ ప్రభుత్వంపై పాడి రైతులు కన్నెర్ర చేశారు. పెండింగ్ బిల్లులు చెల్లించాలని ఆందోళన బాటపట్టారు. పాల బిల్లులు చెల్లించడం లేదంటూ జనగామ జిల్లాలోని స్టేషన్ ఘనపూర్ బస్టాండ్ వద్ద జాతీయ రహదారిపై పాల డబ్బాలతో పాడి రైతులు రాస్తారోకో నిర్వహించారు. రైతుల ధర్నాతో భారీగా ట్రాఫిక్ జాం ఏర్పడింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పాడి రైతులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. పెండింగ్ బిల్లుల కోసం పలుమార్లు ఎమ్మెల్యేలను, మంత్రులను కలిసినా ఫలితం లేదన్నారు. ముఖ్యమంత్రి దృష్టికి రెండుసార్లు తీసుకెళ్లిన సమస్య పరిష్కారం కాలేదన్నారు. తమ గురించి ప్రజా ప్రతినిధులు ఎవరూ పట్టించుకోవడం లేదని, సమస్యలు పరిష్కరించుకుండా ప్రజాప్రతినిధులు తమ గొప్పలను ప్రదర్శించేందుకు రాజకీయాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. మా బతుకు దెరువు పాడి అని, పాడితోనే బతుకులీడుస్తున్నామని, పాలబిల్లులు చెల్లించకుండా ప్రభుత్వం తమను రోడ్డు పాలు చేసిందని తీవ్రంగా మండిపడ్డారు. బిల్లులు చెల్లించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ధర్నా విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే అక్కడకు చేరుకొని రైతులతో మాట్లాడి సర్దిచెప్పే ప్రయత్నం చేశారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
శనివారం 10
ఆగస్టు 2024





# అడోబ్ సీఈవో శంతన్ నారాయణ్‌తో సిఎం భేటీ

## రాష్ట్రంలో ప్రాజెక్టులపై ఆసక్తి

హైదరాబాద్,ఆగస్ట్9 : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రఖ్యాత అడోబ్ సిస్టమ్స్ సీఈవో శంతను నారాయణ్‌తో భేటీ అయ్యారు. ఫ్యూచర్ స్టేట్ తెలంగాణకు పెట్టుబడులు లక్ష్యంగా అమెరికాలో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి ప్రస్తుతం కాలిఫోర్నియాలోని పలువురు గ్లోబల్ బిజినెస్ లీడర్లతో సమావేశాలు, చర్చలు జరుపుతున్నారు. అడోబ్ సీఈవోతో సమావేశంలో సీఎం తోపాటు పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు, ఇతర ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. తెలంగాణలో ప్రజాప్రభుత్వం తలపెట్టిన హైదరాబాద్ 4.0 ఫ్యూచర్ సిటీ నిర్మాణం, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిటీ ఏర్పాటు ప్రణాళికలపై శంతను నారాయణ్ ఆసక్తి కనబరిచారు. రాష్ట్రంలో చేపట్టే ప్రాజెక్టుల్లో భాగస్వామ్యం పంచుకునేందుకు అంగీకరించారు. టెక్ విజనరీ శంతను నారాయణ్ ను కలుసుకోవటం ఆనందంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

# తవ్వకాల్లో కుండనిండా బంగారు నాణెలిలు

## పురాతన గ్రీకు రాజ్యానికి చెందినవిగా అంచనా

న్యూఢిల్లీ,ఆగస్ట్ 9 : తుర్కియే పశ్చిమ ప్రాంతంలో ఇటీవల పురాతత్వ శాస్త్రవేత్తలు తవ్వకాలు చేపట్టగా.. ఓ కుండ నిండా బంగారు నాణెలిలు బయటపడ్డాయి. వీటిపై మోకరిల్లిన విలుకాడు చిహ్నం ఉంది. వీటితోపాటు ఎంతో విలువైన పలు వస్తువులను కూడా గుర్తించారు. ఇవన్నీ క్రీస్తు పూర్వం ఐదో శతాబ్దానికి చెందినవిగా భావిస్తున్నారు. ఇవన్నీ పురాతన గ్రీకు రాజ్యానికి చెందినవిగా అంచనా వేస్తున్నారు. వీటిని సర్డిస్ అనే ప్రాంతంలో తయారుచేసినట్లు భావిస్తున్నారు. ఈ నాణెలిలను కిరాయి సైనికులకు చెల్లించేందుకు వినియోగించి ఉండొచ్చని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఎవరూ తాము మరోసారి తీసుకునే అవసరం లేదని బంగారు నాణెలిలు పాతిపెట్టరని.. ఇవి ఎవరో దురదృష్టవంతుడైన కిరాయి సైనికుడికి చెందినవి కావొచ్చని యూనివర్శిటీ ఆఫ్ మిచిగాన్‌కు చెందిన క్రిస్టఫర్ రాటే పేర్కొన్నారు. ఒక్కో బంగారు నాణెం అతడి ఒక నెల జీతం కావచ్చని గ్రీక్ చరిత్రకారులు అంచనా వేస్తున్నారు. అప్పట్లో వెండి నాణెలిలను రోజువారీ ఖర్చులకు వాడేవారని భావిస్తున్నారు. క్రీస్తు పూర్వం 427లో ఏథెన్స్‌కు చెందిన ఓ జనరల్ పర్షియా తరఫున దాడి చేసిన కిరాయి హంతకుల సమూహాన్ని మట్టుబెట్టారని.. అందులో వ్యక్తికి చెందినవిగా అనుమానిస్తున్నారు.

# బంగ్లాలో హిందువులపై దాడులపై ఆందోళన

## ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసిన కేంద్రం

న్యూఢిల్లీ,ఆగస్ట్ 9 : కల్లోలిత బంగ్లాదేశ్‌లో మైనారిటీలపై దాడులు జరుగుతుండంపై భారత్ ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ క్రమంలో సరిహద్దులో నెలకొన్న పరిస్థితులను సమీక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం ఓ ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. బంగ్లాదేశ్‌లో భారతీయులు, హిందువులు, ఇతర మైనారిటీల భద్రతను ఈ కమిటీ పర్యవేక్షించనుంది. బీఎస్ఎఫ్ తూర్పు కమాండ్ ఏడీజీ నేతృత్వంలో ఈ కమిటీ నియమించినట్లు కేంద్ర హోంశాఖ వెల్లడించింది. 'బంగ్లాదేశ్‌లో కొనసాగుతున్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని.. భారత్ – బంగ్లాదేశ్ సరిహద్దుపై ప్రస్తుత పరిస్థితిని సమీక్షించడానికి మోదీ ప్రభుత్వం ఓ కమిటీని ఏర్పాటు చేసింది. బంగ్లాదేశ్‌లో ఉన్న భారతీయులు, హిందువులతోపాటు ఇతర మైనారిటీ వర్గాల భద్రతకు సంబంధించి అక్కడి ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు చేపడుతుందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. బీఎస్ఎఫ్ తూర్పు కమాండ్ ఏడీజీ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఈ కమిటీలో దక్షిణ బెంగాల్, త్రిపుర విభాగాల బీఎస్ఎఫ్ ఐజీ స్థాయి అధికారులు, ల్యాండ్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఉన్నతాధికారులు సభ్యులుగా ఉంటారని తెలిపారు. రిజర్వేషన్ల వ్యతిరేక ఆందోళనలతో అట్టుడికిన బంగ్లాదేశ్‌లో ముహమ్మద్ యూనుస్ సారథ్యంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటైన విషయం తెలిసిందే. ప్రధానమంత్రి హోదాకు సమానమైన ముఖ్య సలహాదారుగా వ్యవహరిస్తోన్న యూనుస్.. పౌరుల భద్రతకు పెద్దపీట వేయాల్సిన అవసరం ఉందన్నారు. వారిపై దాడుల్ని ఆపడం ప్రథమ కర్తవ్యమని పేర్కొన్నారు. అయితే, కల్లోలిత దేశంలో హిందువులు సహా మైనారిటీ వర్గాలపై దాడులు జరుగుతుండటం భారత్ సహా పలు దేశాలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది.

# పాతబస్తీలో రౌడీషీటర్ రియాజ్ దారుణ హత్య

హైదరాబాద్,ఆగస్ట్ 9 : బాలాపూర్ పోలీసు స్టేషన్ పరిధిలో కంచన్ బాగ్‌కు చెందిన రియాజ్ అనే రౌడీషీటర్ దారుణ హత్యకు గురయ్యాడు. గుర్తుతెలియని దుండగులు బాలాపూర్ ఆర్‌సీఐ రోడ్డులో రియాజ్ ద్విచక్రవాహనాన్ని కారుతో ఢీకొట్టారు. అనంతరం కాల్పులు జరిపి హతమార్చారు. ఘటనా స్థలాన్ని రాచకొండ సీపీ సుధీర్‌బాబు పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఘటనా స్థలిలో పోలీసులు బుల్లెట్‌ను స్వాధీనం చేసుకున్నారు. రియాజ్‌పై బాలాపూర్‌తో పాటు హైదరాబాద్ నగరంలో పలు కేసులున్నాయని సీపీ తెలిపారు. ప్రస్తుతం అతడు మీర్‌పేట్ పరిసర ప్రాంతాల్లో నివాసం ఉంటున్నట్లు చెప్పారు. హత్యకు గల కారణాలు తెలియాల్సి ఉందని, దర్యాప్తు కొనసాగుతోందని సీపీ పేర్కొన్నారు.

# ప్రజావాణికి భారీగా ప్రజల వినతులు

## మొత్తం 502 దరఖాస్తులు అందినట్లు ప్రకటన

హైదరాబాద్,ఆగస్ట్ 9 : మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 502 దరఖాస్తులు అందాయి. రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 112, మైనారిటీ వెల్ఫేర్ కు సంబందించి 71, పౌరసరఫరాలశాఖకు సంబంధించి 69, పంచాయత్ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖకు సంబందించి 42, మున్సిపల్ శాఖకు సంబంధించి 35 ఇతర శాఖలకు సంబంధించి 173 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

# తీహార్ జైలులో అధ్వాన్నంగా పరిస్థితులు

## కవితకు బెయిల్ వస్తుందన్న ఆశతో ఉన్నాం

## కవిత 11 కిలోల బరువు తగ్గిందన్న కెటిఆర్

హైదరాబాద్,ఆగస్ట్9 : ఢిల్లీ మద్యం కేసులో ఆప్ నేత మనీశ్ సిసోడియాకు బెయిల్ వచ్చిందని.. అరవింద్ కేజ్రీవాల్, కవితకు కూడా వస్తుందని భావిస్తున్నామని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ఛార్జ్‌షీట్ వేశాక జైల్లో ఉంచాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. కవితకు బెయిల్ ఇవ్వాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశామన్నారు. త్వరలోనే బెయిల్ వస్తుందని ఆశిస్తున్నామని చెప్పారు. జైల్లో కవిత 11 కిలోల బరువు తగ్గారని.. బీపీ, ఇతర ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని కేటీఆర్ తెలిపారు.
ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ కూతురు కవిత అరెస్టయి తీహార్ జైలులో ఉన్నారు. కవితను బయటకు తీసుకొచ్చేందుకు తెగ ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ ఎలాంటి సానుకూల ఫలితం రాలేదు. తీహార్ జైలులో ఉన్న కవితతో మరోసారి భేటీ అయ్యారు కేటీఆర్. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ చేస్తూ కవితకు వచ్చేవారం బెయిల్ వచ్చే అవకాశం ఉందన్నారు. కవిత జైల్లో చాలా ఇబ్బందులు పడుతుందన్న కేటీఆర్.... ఇప్పటికి 11 కిలోల బరువు తగ్గిందన్నారు. లిక్కర్ కేసులో అరెస్టైన అయిన బీపీతో బాధపడుతుందని... రోజుకు రెండు బీపీ టాబ్లెట్లు వేసుకోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. 11 వేలమంది ఖైదీల సామర్థ్యం ఉన్న జైలులో 30 వేలమంది ఖైదీలున్నారు. జైలు పరిశుభ్రంగా లేదు. జైలుకు వెళ్లి వచ్చిన వాళ్ళు భవిష్యత్‌లో పెద్ద లీడర్లు అయ్యే అవకాశం ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. దేశంలో రాజకీయకోణంలో కోట్లాదేవారికి ఇలాంటివి తప్పవు అంటూ... బెయిల్ కోసం మరోసారి అప్పీలు చేశామన్నారు. ఇదే కేసులో అరెస్టైన సిసోడియా బెయిల్ అంశంపై స్పందిస్తూ.. ఆయనకు బెయిల్ వచ్చింది కాబట్టి మిగతా వాళ్లకు కూడా వస్తుందని భావిస్తన్నామన్నారు.

# మున్సిపల్ సూపరింటెండ్ నివాసంపై దాడులు

## భారీగా అక్రమ ఆస్తులు గుర్తించిన ఎసిబి

నిజామాబాద్,ఆగస్ట్9 : నిజామాబాద్ మున్సిపల్ సూపరింటెండెంట్ దాసరి నరేందర్ నివాసంపై ఏసీబీ దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో భారీగా నగదు, ఆదాయానికి మించిన ఆస్తులు బయట పడ్డాయి. అతడి ఇంట్లో రూ.2.93 కోట్ల నగదు పట్టుబడింది. అలాగే రూ.1.10 కోట్ల బ్యాంకు బ్యాలెన్స్ నరేందర్, అతని భార్య, తల్లి ఖాతాల్లో ఉన్నట్లుగా గుర్తించారు. వీటితో పాటు 51 తులాల బంగారం, రూ.1.98 కోట్ల విలువైన స్థిరాస్తులను గుర్తించారు. ఇప్పటివరకు స్వాధీనం చేసుకున్న మొత్తం ఆస్తుల విలువ దాదాపు రూ. 6.07 కోట్లు ఉంటుందని ఏసీబీ అధికారులు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ప్రాజెక్టుల పేరుతో భారీగా దోపిడీ

## కాలేశ్వరంలో ప్రజల సొమ్ము లూటీ

## సీతారామ ప్రాజెక్టులోనూ 8వేల కోట్లు కాజేశారు

## ప్రాజెక్ట్ నిర్మాణ పనులను పరిశీలించిన పొంగులేటి



ఖమ్మం,ఆగస్ట్ 9 : తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం ప్రాజెక్టుల పేరుతో దోచుకుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మరోమారు ఆరోపించారు. కాళేశ్వరం, ఇరిగేషన్‌లో ప్రజల సొమ్ము లూఠీ చేశారని ఆరోపణలు చేశారు. శుక్రవారం నాడు ఏన్కూర్ వద్ద సీతారామ ప్రాజెక్ట్ కాలువల నిర్మాణ పనులను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వ విజయబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... రీ డిజైన్ పేరుతో సీతారామ ప్రాజెక్టుకు రూ. 18వేల కోట్లతో కేసీఆర్ ప్రభుత్వం పనులు చేపట్టి రూ.8 వేల కోట్ల ప్రజల సొమ్మును కాజేసిందని విమర్శించారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రాజెక్టులు అన్ని సాగులోకి తెచ్చి రైతులకు ఉపయోగపడాలని శరవేగంగా పనులు చేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.
సీతారామతో లక్షా 35 వేల ఎకరాలు వైరా, లంకా సాగర్ ప్రాజెక్టులు మైనర్ ఇరిగేషన్‌లో అనుసంధానం చేస్తున్నామని అన్నారు. ఈ నెల 15వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి సీతారామ ప్రాజెక్ట్‌ను ప్రారంభిస్తారని వెల్లడించారు. రాబోయే కొద్ది రోజుల్లో సీతారామ ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని పనులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుకు అడ్డంకులు ఉన్నా అధిగమిస్తామని అన్నారు. లక్షా 75 వేల ఎకరాలు సాగులోకి మొదటి విడతలో తీసుకురాబోతున్నామని చెప్పారు. రైతుల రుణమాఫీ చేశామని తెలిపారు. రూ.లక్షా 50 వేల నుంచి 2లక్షల వరకు బ్యాంకులో రుణం ఉన్న అన్నదాతలకు మాఫీ చేస్తామని, రూ.31వేల కోట్లు రైతులకు ఇచ్చే పరిస్థితి లేదని.. అయినా రైతుల ప్రభుత్వం కాబట్టి రుణమాఫీ చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. రూ. 2లక్షలకు పైగా రుణాలు దాటిన రైతులు నగదు చెల్లించాలని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లు అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇస్తామని అన్నారు. మొదటి విడతగా 4లక్షల ఇళ్లు అందజేస్తామని ప్రకటించారు. కేసీఆర్ ప్రభుత్వంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లు అసంపూర్తిగా ఉన్నాయని చెప్పారు. నిరుపయోగంగా ఉన్న ఇళ్లను పూర్తి చేస్తామని అన్నారు. తెల్ల రేషన్ కార్డుల కోసం పేదలు ఎదురు చూస్తున్నారన్నారు. హెల్త్ కార్డు... తెల్లరేషన్ కార్డులు త్వరలోనే ఇస్తామని ప్రకటించారు.
ధరణీ అనే భూతంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని దానికి మోక్షం కల్పిస్తామని తెలిపారు. అద్భుతమైన రెవెన్యూ చట్టం తీసుకుని రాబోతున్నామని స్పష్టం చేశారు. 80 వేలు పుస్తకాలు చదివిన దొరవారు సూచనలు చేస్తే పరిశీలించడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. ఇందిరమ్మ రాజ్యం ప్రతి ఒక్కరి కలను నెరవేరుస్తుందని ఉద్ఘాటించారు. ప్రభుత్వ భూమి, నిధులు దుర్వినియోగం కాకుండా కాపాడతామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

# శ్రీరాంసాగర్‌లో ఏటేటా ఇసుక మేటలు

## నీటి నిల్వ సామర్థ్యం క్రమేపి తగ్గుదల

## నిపుణుల నివేదికను పట్టించుకోని నాటి బిఆర్ఎస్

నిజామాబాద్,ఆగస్ట్ 9 : శ్రీరాంసాగర్‌లో ఏటేటా వరదల కారణంగా ఇసుక మేటలు పెరుగు తున్నాయని, పూడిక కారణంగా నిల్వ సామర్థ్యం తగ్గుతోందన్న ఆందోళన వ్యక్తం అవుతోంది. మొన్నటి వేసవిలో చుక్కనీరు లేకుండా ఎండిపోయింది. అప్పుడే పూడికను గుర్తించి చర్యలు తీసుకుని ఉంటే బాగుండేది. ఈ పూడిక సమస్యలపై నిపుణులు నివేదించినా, రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నా సమస్యకు పరిష్కారం దక్కడం లేదు. గతంలో చెరువుల్లో పూడిక తీసామని చెప్పకున్న నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఇలాంటి సీరియస్ సమస్యలపై స్పందించి తగిన చర్యలు తీసుకోలేకపోయింది. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి దశాబ్దం పూర్తయినా ఇప్పటికీ చర్యలను చేపట్టక పోవడం గమనార్హం. రైతులకు 1983లో ప్రాజెక్టు అందు బాటులోకి వచ్చిన సమయంలో 112 టీఎంసీలు ఉన్న నీటి నిల్వ సామర్థ్యం.. 2010 వచ్చే వరకు 90 టీఎంసీలకు పడి పోయింది. వరదనీటి ద్వారా మట్టి, ఇసుక వచ్చి చేరడం వల్ల ఎస్సారెస్పీ సామర్థ్యం మరింత తగ్గిందని ఇంజనీరింగ్ నిపుణులు అంచనా వేశారు. అంతేకాకుండా ఉమ్మడి రాష్ట్రం హయాంలో 2014లో రాష్ట్ర ఇంజనీరింగ్ పరిశోధన సంస్థ అధికారులు ఎస్సారెస్పీలో 15 రోజుల పాటు సర్వే చేశారు. పోచంపాడు నుంచి బాబ్లీ వరకు పడవలలో ప్రాజెక్టు అంతా తిరుగుతూ హైడ్రోపోనిక్స్ విధానంలో సర్వే నిర్వహించారు. ప్రాజెక్టులోని అన్ని ప్రాంతాలు తిరిగి వివరాలు సేకరించారు. పూర్తి నివేదికను ప్రభుత్వానికి అందించారు. రాష్ట్ర ఇంజనీరింగ్ పరిశోధన సంస్థ వారు నిర్వహించిన సర్వే ప్రకారం ప్రస్తుతం ప్రాజెక్టులో 80.10 టీఎంసీల నీళ్లే నిలువ ఉంటున్నాయని గతంలోనే ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. దీనిని పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ నివేదిక ప్రకారం గెజిట్ విడుదల చేయాలని ఇంజనీరింగ్ నిపుణులు నివేదికలో కోరారు. కాగా, అప్పుడే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడటంతో ఈ నివేదికను పట్టించుకోలేదు. ఇప్పటికీ అమలు చేయలేదు. వారి సర్వే ప్రకారం ప్రతీ సంవత్సరం భారీగా మట్టి, ఇసుక వచ్చి చేరుతోంది. దీని వల్ల ప్రతి యేటా ఒక టీఎంసీ వరకు సామర్థ్యం తగ్గుతోందని వారు అంచనా వేశారు. ఇలాగే ఇసుక, మట్టి కొన్నేళ్ల పాటు వస్తే నీటి నిల్వ సామర్థ్యం భారీగా తగ్గుతుందని వారు స్పష్టం చేశారు. ఇది ప్రాజెక్టు పరిధిలోని ఆయకట్టు రైతుల పంటపొలాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని నివేదికలో పేర్కొన్నారు. ఈ మట్టి, ఇసుక రాకను మొదటనే అరికట్టాలని వారి నివేదిక ద్వారా కోరారు. ప్రాజెక్టు ఎగువన గోదావరిలో వనాలు పెంచాలని, చిన్న, చిన్న చెక్‌డ్యాంలను నిర్మించాలని వారు సూచించారు. గోదావరి నదిలో చెట్లను పెంచుతే ఇసుక, మట్టి ప్రాజెక్టు వరకు రాకుండా ఆగుతుందని వారి నివేదికలో సూచించారు. ఇప్పటి వరకు మాత్రం ప్రభుత్వం ఆ నివేదికను పట్టించు కోలేదు. ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్య వివరాలను మార్చలేదు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టును గోదావరి పై 112 టీఎంసీల సామర్థ్యంలో నిర్మించారు. ఈ ప్రాజెక్టును 1983లో జాతికి అంకితం చేశారు. అప్పటి నుంచి ప్రాజెక్టు ద్వారా ఆయకట్టుకు సాగునీటిని అందిస్తున్నారు. ప్రాజెక్టు ప్రారంభించినప్పటి నుంచి ఏడు సార్లు మినహా, మిగతా అన్ని సార్లు గేట్లను ఎత్తి వరద నీటినిను గోదావరి నదిలోకి వదిలారు. ప్రతియేడు ప్రాజెక్టుకు భారీగానే వరద వస్తుంది. గోదావరి, మంజీరా, హరిదా నదులతో పాటు వాగుల ద్వారా ప్రాజెక్టులోకి వరద నీరు వచ్చి చేరుతుంది. ప్రాజెక్టు నుంచి కాకతీయ, లక్ష్మి, సరస్వతీ కాలువల ద్వారా ఆయకట్టుకు సాగు నీరు అందిస్తున్నారు. ప్రాజెక్టుపై ఆధారపడి గుత్ప, అలీసాగర్‌తో పాటు ఇతర ఎత్తిపోతల పథకాలకు కూడా సాగునీరు అందిస్తున్నారు. ప్రాజెక్టును నిర్మించిన సమయంలో నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్ ఉమ్మడి జిల్లా పరిధిలోని ఆయకట్టుకు సాగునీరు అందించాలని నిర్ణయించారు. ఇందుకోసం సాగునీటి కాలువల నిర్మాణం చేపట్టారు. ఇప్పటికీ 90 టీఎంసీల నీళ్లు ఉన్నట్లే నివేదికలు ఇస్తున్నారు. వరద ద్వారా వచ్చే మట్టి, ఇసుక నియంత్రణకు చర్యలు తీసు కోలేదు. ప్రాజెక్టు అధికారులు మాత్రం ఇంజనీరింగ్ పరిశోధన సంస్థ సర్వే చేసింది వాస్తవమేనని తెలిపారు. దానిపై నిర్ణయం తీసుకోవాల్సింది ప్రభుత్వమేనని వారు తెలిపారు. ప్రభుత్వం ఎస్సారెస్పీపై దృష్టి సారించి చర్యలు చేపడితే నీటి నిల్వ సామర్థ్యం పెరగగలదు. ఈ వర్షాకాలం ముగిసిన తరవాత అయినా కాంగ్రెస్ ప్రభుత్వం ఇందుకు పూనుకుంటే మంచిదని రైతులు అంటున్నారు.

# నగరంలో డిజిటల్ సర్వే

## చాపకింది నీరులా వివరాల సేకరణ

## సమగ్రతకోసమే అంటున్న ఆమ్రపాలి

## అయినా ప్రజల్లో తొలగని అనుమానాలు

హైదరాబాద్,ఆగస్ట్ 9 : హైదరాబాద్‌లో ఇప్పుడు ఇంటింటి సర్వే జరగబోతోంది. గతంలో టిఆర్ఎస్ అధికారంలోకి రాగానే ఇంటింటి సర్వే జరిపింది. దాని వల్ల ఒనగూరిన ప్రయోజనాలేంటో తెలియదు. దాని వివరాలు కూడా బయట పెట్టలేదు. తాజాగా నగరంలో కొత్తగా చేపట్టే సర్వే దేనికి
ఉద్దేశించిందో కూడా చెప్పడం లేదు. అయితే డిజిటల నంబర్లు కేటాయిస్తామని అంటున్నా..ఆస్తి మదింపునకే అన్న విమర్శలు కూడా ఉన్నాయి. సర్వేపై ఎలాంటి అపోహాలు అసవరం లేదని కమిషన్ ఆమ్రపాలి స్పష్టం చేశారు. జీఐఎస్ సర్వేతో ఇంటింటికీ ఓ డిజిటల్ అడ్రెస్ ఐడీ ఇస్తారని దాని ఆధారంగానే ఇకపై సేవలు అందుతాయని పేర్కొన్నారు. ఈ ఐడీని ప్రతి ఇంటికి అతికిస్తారని తెలిపారు. సర్టిఫికేట్లు ఇతర డాక్యుమెంట్లు ఈ ఐడీ ఆధారంగానే నేరుగా ఇంటికి వచ్చే వెసులుబాటు ఉందన్నారు. అత్యవసర సేవలు కూడా వేగంగా అందుకోవచ్చని తెలిపారు. ఆయా ప్రాంతాల్లో ప్రభుత్వ సేవల్లో జరిగే అలసత్వాన్ని కట్టడి చేయొచ్చని అంటున్నారు. గ్రేటర్ హైదరాబాద్‌లో ప్రజలకు మెరుగైనా సేవలు అందించేందుకు జీఐఎస్ సర్వే నిర్వహిస్తున్నట్లు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు సేవల్లో జవాబుదారీతనం పెంచేందుకు ఈ సర్వే ఉపయోపడుతుందని అన్నారు. సర్వే చేస్తున్నారని తెలిసి ప్రజల్లో ఉన్న భయాందోళనలు తొలగించే ప్రయత్నం చేశారు. సర్వే అనంతరం ప్రభుత్వ, ప్రైవేటు భవనాలు, యుటిలిటీస్ జియో ఫెన్సింగ్ అవుతాయన్నారు. సర్వే కోసం ఇంటికి వచ్చే సిబ్బంది వ్యక్తిగత సమాచారం అడగబోరని ఆమ్రపాలి అన్నారు. ఆధార్, పాన్ కార్డ్ వివరాలు తెలుసుకోరని పేర్కొన్నారు. సర్వే చేసే సిబ్బంది ఆ ప్రాంతంలో ఉన్న భవనాలు సొంత భవనాలా, ప్రభుత్వ భవనాలా, వాణిజ్య భవనాలా, అపార్టమెంటా, గ్రూప్ హౌసింగ్, లేకా ప్రార్థనా మందిరమా, ఖాళీ స్థలాలు ఎవరిది అనేది తెలుసుకో నున్నారు. భవనం లేదా ప్లాట్ ఫొటోలు. భవనానికి పేరుంటే పేరు, ఇంటిముందు రోడ్డు వెడల్పు, ప్లింత్ ఏరియా, ఎన్ని అంతస్తులు, ఎన్ని ప్లాట్స్, ఎన్ని లిఫ్టులు, పార్కింగ్ ఏరియా ఎంత, ఫైర్ సేఫ్టీ ఏర్పాట్ల వివరాలు సేకరిస్తారని తెలుస్తోంది. ఈ సర్వే కాస్ట్ రూ. 22 కోట్లుగా చెప్పుకొచ్చారు. ఇప్పటి వరకు 158 కిలోమీటర్ల మేర డ్రోన్ సర్వే పూర్తయినట్టు తెలిపారు. 1,14,020 ఇళ్ల డిజిటలైజేషన్ జరిగిందని పేర్కొన్నారు. ప్రస్తుతం హైదర్ నగర్, మియాపూర్, చందానగర్, కేపీహెచ్ బీకాలనీ, ఉప్పల్, హయత్‌నగర్‌లో సర్వే నడుస్తోందన్నారు. విద్యుత్, నల్లా బిల్లులు ఇవ్వాల వద్దా అనేది ఎవరి వ్యక్తిగత నిర్ణయంపై ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. ఇప్పటికే చాలా రాష్ట్రాలు, నగరాల్లో ఈ సర్వే చేపట్టారని తెలిపారు. ఉత్తర్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో ఇలాంటి సర్వే విజయవంతంగా పూర్తి అయిందన్నారు. జీఐఎస్ సర్వే ఇప్పటి వరకు హైదరాబాద్‌లో జరగలేదని అలా జరిగితే స్టార్టప్ కంపెనీలు వచ్చేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. శాటిలైట్, డ్రోన్, ఇంటింటి పర్యటనతో తీసుకున్న వివరాల ఆధారంగా జరిగే మ్యాపింగ్‌తో జరిగే ప్రయోజనాలు భవిష్యత్‌లో ప్రజలు తెలుసుకుంటారని అన్నారు. కబ్జా అనే మాట లేకుండా చేయొచ్చని తెలిపారు. చెత్త సేకరించే వాళ్లు తమ ఇంటికే కొన్నిసార్లు రావడం లేదని దాని వల్ల ఇబ్బంది పడుతున్నామని పలువురుఅన్నట్లు ఆమ్రపాలి ఉదాహరిస్తూ... ఇక ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులు కూడా ఉన్నాయని... ఇకపై చెత్త సేకరించిన ఇంటి నెంబర్ ఫోన్లో అప్‌లోడ్ చేస్తే ఆ ఇంటి నుంచి చెత్త తీసుకున్నట్టు ఆన్‌లైన్‌లో రిజిస్టర్ అవుతుందని తెలిపారు. అలా హైదరాబాద్‌లో ఎన్ని ఇళ్ల నుంచి చెత్త సేకరిస్తున్నారు. ఎంత సిబ్బంది కావాల్సి ఉంటుందనే తెలుస్తుందన్నారు.

# ఆలస్యం కావచ్చు..కానీ తిరస్కరణ జరగదు

## సిసోడియాకు బెయిల్‌పై సునీతా కేజ్రీవాల్ స్పందన

న్యూఢిల్లీ,ఆగస్ట్ 9 : ఢిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ సీనియర్ నేత మనీశ్ సిసోడియాకు భారీ ఊరట లభించిన క్రమంలో సిఎం కేజ్రీవాల్ సతీమణి సునీతా కేజ్రీవాల్ స్పదించారు. మద్యం కుంభకోణం కేసులో ఆయనకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూ చేసింది. ఈ నేపథ్యంలో సిసోడియాకు బెయిల్ రావడంపై ఢిల్లీ సీఎం అరవింద్ కేజీవ్రాల్ సతీమణి సునీతా కేజీవ్రాల్ తాజాగా స్పందించారు. ఆలస్యం అయినా న్యాయమే గెలుస్తుందని అర్థం వచ్చేలా ఓ ట్వీట్ పెట్టారు. 'న్యాయం జరగడంలో కొంత ఆలస్యం కావొచ్చు. కానీ, తిరస్కరించబడదు' అని ఎక్స్‌లో పేర్కొన్నారు. మద్యం కుంభకోణం కేసులో గతేడాది ఫిబ్రవరి 26న సిసోడియాను అధికారులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి తీహార్ జైల్లోనే ఉంటున్నారు. బెయిల్ కోసం తీవ్రంగా పోరాటం చేశారు. ఈ క్రమంలో సుప్రీం తీర్పుతో 17 నెలలుగా జైలు జీవితాన్ని గడుపుతున్న సిసోడియాకు భారీ ఊరట లభించినట్లైంది. ఈ నేపథ్యంలో దేశ అత్యున్నత న్యాయస్థానం తీర్పుపై ఆమ్ ఆద్మీ పార్టీ సంతోషం వ్యక్తం చేసింది. చివరికి సత్యమే గెలిచింది అంటూ ఆప్ నేతలు సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నారు. ఇక ఇదే కేసులో సీఎం అరవింద్ కేజీవ్రాల్ కూడా అరెస్టైన విషయం తెలిసిందే. ఈ ఏడాది మార్చిలో కేజ్రీని ఈడీ అరెస్ట్ చేసింది. అప్పటి నుంచి ఆయన కూడా బెయిల్ కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఈడీ కేసులో సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసినప్పటికీ.. ప్రస్తుతం సీబీఐ కేసులో తీహార్ జైలులో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు.మరోవైపు కేజీ జ్యుడీషియల్ కస్టడీని ఈ నెల 20 వరకు పొడిగిస్తూ రౌస్ అవెన్యూ కోర్టు గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. కస్టడీ గడువు ముగియడంతో సీబీఐ ఆయనను తిహార్ జైలు నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టులో హాజరుపరిచారు. మద్యం పాలసీ కేసులో సిబిఐ అరెస్టు చేయడాన్ని సవాల్ చేస్తూ కేజీవ్రాల్ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు సోమవారం కొట్టివేసిన విషయం తెలిసిందే.

# జయబచ్చన్‌కు మళ్లీ కోపం వచ్చింది

## జయా అమితాబ్ బచ్చన్‌గా పిలవడంపై అభ్యంతరం

## రాజ్యసబ ఛైర్మన్ తీరుకు నిరసనగా వాకౌట్

న్యూఢిల్లీ,ఆగస్ట్ 9 : రాజ్యసభ ఎంపీ, సమాజ్‌వాదీ పార్టీ నాయకురాలు జయా బచ్చన్ మరోమారు కోపానికి వచ్చారు. తన పేరును పదేపదే జయా అమితాబ్ బచ్చన్‌గా పిలవడంపై అభ్యంతరం తెలిపారు. మహిళలకు సొంతంగా పేర్లు ఉండవా అంటూ ప్రశ్నించారు. ఆమెకు కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ మద్దతుగా నిలిచారు. మరోసారి జయా బచ్చన్ పేరును జయా అమితాబ్ బచ్చన్‌గా రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ సంబోధించడంపై ఆమె తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశారు. దీనిపై దన్‌ఖడ్ ఆగ్రహం వ్యక్తంచేస్తూ..నాకు పాఠాలు చెప్పొద్దు అని తీవ్రంగా స్పందించారు. దాంతో ఛైర్మన్ క్షమాపణ చెప్పాలని ఆమె డిమాండ్ చేయడంతో సభలో గందరగోళ వాతావరణం ఏర్పడింది. ఛైర్మన్ వైఖరిని నిరసిస్తూ విపక్షాలు వాకౌట్ చేశాయి. దీనిపై జయ మీడియాతో మాట్లాడారు. ఛైర్మన్ ఉపయోగించిన స్వరాన్ని నేను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా. మేం పాఠశాల విద్యార్థులం కాదు. మాలో కొందరు సీనియర్ సిటిజెన్లు కూడా ఉన్నారు. ప్రతిపక్ష నేత మాట్లాడేందుకు నిల్చున్న సమయంలో ఆయన మాట తీరు బాధించింది. మైక్ కట్ చేశారు. అలా ఎలా ప్రవర్తిస్తారు? మీరు సెలబ్రిటీ అయితే ఏంటి నేను పట్టించుకోనంటూ తీవ్ర పదజాలం వాడుతుంటారు. ఆయన పట్టించుకోవాలని నేను అడగడం లేదు. ఐదోసారి నేను రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్నా. నాకు తెలీదా ఏం మాట్లాడాలో..? ఇలాంటి ప్రవర్తన గతంలో ఎన్నడూ చూడలేదు. దీనిపై క్షమాపణలు చెప్పాలి' అని ఆమె డిమాండ్ చేశారు. ఆ సమయంలో ఆమె వెంట సోనియా గాంధీ కూడా ఉన్నారు.ఇటీవల రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ నారాయణసింగ్.. జయా అమితాబ్ బచ్చన్ మాట్లాడాలంటూ ఆహ్వానించారు. దీనిపై జయాబచ్చన్ అభ్యంతరం వ్యక్తంచేశారు. 'జయా బచ్చన్ అంటే సరిపోతుంది' అంటూ పేర్కొన్నారు. 'రికార్డుల్లో మీ పూర్తి పేరు ఇలానే ఉంది' అంటూ చెప్పగా.. 'మహిళలకు స్వతహాగా గుర్తింపు లేదా' అంటూ ఆ రోజు ఒకింత అసహనం వ్యక్తం చేశారు.

# ఉండి ఎమ్మెల్యే రఘురామ టార్చర్ కేసు

## సీఐడీ అదనపు ఎస్పీ విజయ్‌పాల్‌కు చుక్కెదురు

## మధ్యంతర బెయిల్ నిరాకరించిన హైకోర్టు

అమరావతి,ఆగస్ట్ 9 : ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణ రాజుకు కస్టోడియల్ టార్చర్ కేసులో అప్పటి సీఐడీ అదనపు ఎస్పీ విజయ్‌పాల్‌కు చుక్కెదురైంది. ఆయనకు మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. రఘురామ ఫిర్యాదుతో గుంటూరులోని నగరపాలెం పోలీసులు నమోదు చేసిన కేసుపై విజయ్‌పాల్ హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై ఉన్నత న్యాయస్థానం విచారణ చేపట్టింది.
రఘురామకు కస్టోడియల్ టార్చర్‌లో గాయాలైనట్లు గతంలో సుప్రీంకోర్టు అభిప్రాయపడిందని సీనియర్ న్యాయవాది సిద్దార్థ్ లూథ్రా హైకోర్టు దృష్టికి తీసుకొచ్చారు. విజయ్‌పాల్‌కు ముందస్తు, మధ్యంతర బెయిల్ ఇవ్వొద్దని కోరారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
శనివారం 10 ఆగస్టు 2024





# గిరిజనులను ముందుకు నడిపించాలి

## రాష్ట్రపతి ద్రౌపది ముర్మును ఆదర్శం కావాలి

## గిరిజనుల సంక్షేమానికి ప్రత్యేక కృషి

## ఆదివాసీ దినోత్సవంలో సిఎం చంద్రబాబు

విజయవాడ,ఆగస్ట్9 : గిరిజనులు ఇంకా వెనుకబడి ఉన్నారని,వారిని ఆదుకుని ముందుకు నడిపించాల్సి ఉందని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అల్లూరి సీతారామరాజు, ఏకలవ్యుడిని ఆదర్శంగా తీసుకోవాలి. అల్లూరి సీతారామరాజు బ్రిటిష్ పాలన అంతానికి పోరాడి ప్రాణ త్యాగం చేశారు. స్కూల్‌లో టీచర్‌గా పనిచేస్తూ ద్రౌపదీ ముర్మ రాష్ట్రపతి కాగలిగారు. అంచెలంచెలుగా ఎదిగిన ఆమెను స్ఫూర్తిగా తీసుకోవాలి. ఆఫ్రికా తర్వాత ప్రపంచంలో రెండో స్థానంలో గిరిజనులు ఉండే దేశం భారత్. అన్ని రంగాల్లో గిరిజనులు ముందుండాలనేదే నా ఆకాంక్ష. మారుమూల ప్రాంతాల్లో ఉండే గిరిజనులు అభివృద్ధి చెందాలి. ప్రధాని వచ్చినప్పుడు అరకు కాఫీ రుచి చూపించాం.తెదేపా ప్రభుత్వ హయాంలో ఏటా ఆదివాసీ దినోత్సవం నిర్వహించాం. గత ఐదేళ్లలో ఈ దినోత్సవాన్ని పట్టించుకున్న పాపాన పోలేదు. ఆదివాసీలంటే శౌర్యం, సహజ ప్రతిభ, నైపుణ్యం కలిగిన వ్యక్తులు. దేశవ్యాప్తంగా 10.42 కోట్ల మంది గిరిజనులున్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రంలో 27.39 లక్షల మంది ఉన్నారు' అని చంద్రబాబు తెలిపారు.



ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆదివాసీ మహిళలతో కలిసి నృత్యం చేసిన సీఎం.. అనంతరం డప్పు వాయించారు. ఆ తర్వాత అరకు కాఫీ ఉత్పత్తులను పరిశీలించారు. సీఎం చంద్రబాబు, పలువురు ఎమ్మెల్యేలు కాఫీ రుచి చూశారు. అరకు కాఫీ మార్కెటింగ్ తదితర అంశాలపై అధికారులతో సీఎం మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.

# అంబేడ్కర్ విగ్రహం వద్ద వైసిపి నిరసన

## నల్ల బ్యాడ్జీలు ధరించి ఆందోళన

## జగన్ పేరున్న శిలాఫలకం దొంగతనంపై ఆగ్రహం

విజయవాడ,ఆగస్ట్ 9 : విజయవాడ అంబేద్కర్ విగ్రహం దగ్గర నల్ల బ్యాడ్జీలు ధరించి వైసిపి నేతలు శుక్రవారం నిరసన చేపట్టారు. మాజీ మంత్రి మేరుగ నాగార్జున, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, ఎమ్మెల్సీ అప్పిరెడ్డి, దేవినేని అవినాష్ నిరసన తెలిపారు. కాంస్య విగ్రహం ఆవిష్కరణ శిలాఫలకంపై ఉన్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేరును గత రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు తొగలించటంతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్రంలో రక్షణ లేదని ఆరోపించారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం స్పందించి ఇక్కడ రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర పాలకులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని భక్షించాలనే ఉద్దేశంతో ఉన్నట్టు రాత్రి ఘటన స్పష్టంగా కనిపిస్తుంది.. ఇప్పటికే గ్రామ గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన చేయాలని వైసిపి తరపున పిలుపు ఇచ్చామన్నారు. ఈ విషయంపై లిఖిత పూర్వకంగా పోలీసులకు ఫిర్యాదు చేశామని మాజీ మంత్రి మేరుగ నాగార్జున వెల్లడించారు. విజయవాడ నడిబొడ్డున నిర్మించిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ స్మృతి వనంపై దుండగులు దాడికి పాల్పడ్డారు. ఈ స్మృతి వనం వద్ద ఏర్పాటు చేసిన మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డి పేరును ధ్వంసం చేశారు. గురువారం
రాత్రి అంబేద్కర్ మహాశిల్పం చుట్టుపక్కల విద్యుత్ సరఫరా నిలిపివేయించి, సిబ్బందిని బయటకు తరలించి ఈ దాడులు చేశారని సమాచారం. తెలుగుదేశం మూకలు కుట్రపూరితంగా ఈ దాడికి పాల్పడ్డారని వైసిపి శ్రేణులు ఆరోపిస్తున్నారు. అక్కడ పనిచేసే కొందరి సిబ్బంది ఫోన్లను లాకున్నారని, మరికొందరిని ఫోన్లు స్విచ్ఛాఫ్ చేసి వెళ్లిపోమని బెదిరించారని సమాచారం. ఇదంతా పోలీసుల సమక్షంలోనే జరిగిందని వారు తెలిపారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ప్రజల కోసమైనా జగన్ అసెంబ్లీకి రావాలి

## స్పీకర్ అయ్యన్నపాత్రుడు కీలక వ్యాఖ్యలు

కాకినాడ,ఆగస్ట్ 9 : జగన్ ఎమ్మెల్యేగా అసెంబ్లీకి వచ్చి నియోజకవర్గ సమస్యలపై మాట్లాడాలని ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు కీలక వ్యాఖ్యలు చేశారు. పిఠాపురంలో అయ్యన్నపాత్రుడు పర్యటించిన సందర్భంగా అయ్యన్న మీడియాతో మాట్లాడారు. జగన్ ఇప్పుడు సీఎం కాదు.. ఒక ఎమ్మెల్యే మాత్రమే. అసెంబ్లీకి వచ్చి జగన్‌ను గెలిపించిన నియోజకవర్గ ప్రజల సమస్యలపై చర్చించాలి. అసెంబ్లీకి రాననడం సరికాదు. జగన్‌కు నా సలహా ఒకటే. పదవులు వస్తుంటాయి.. పోతుంటాయి.. ఒక ఎమ్మెల్యేగా అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై మాట్లాడాలి. దానికి నేను అవకాశం ఇస్తా. నేను అవకాశం ఇవ్వనని ఎందుకు అనుకుంటున్నారు. అన్ని పార్టీలకు ఇచ్చిన విధంగానే జగన్‌కు మాట్లాడటానికి అవకాశం ఇస్తా అని అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. అసెంబ్లీలో ఎమ్మెల్యేలందరికీ తగిన గౌరవం ఉందని అన్నారు. ఇందులో పార్టీలకు సంబంధం లేదన్నారు. ప్రజల సమస్యలపై మాట్లాడే అర్హత అందరికీ ఉందని అన్నారు.

# భూ ఆక్రమణదారులను వదిలేది లేదు

## మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే ప్రత్తిపాటి సమీక్ష

పల్నాడు,ఆగస్ట్ 9 : అక్రమాల బారి నుంచి ప్రజలను కాపాడాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. చిలకలూరిపేటలో మున్సిపల్ అధికారులతో శనివారం నాడు ఎమ్మెల్యే ప్రత్తిపాటి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ... ఏపీవ్యాప్తంగా ఐదేళ్లుగా భూ అక్రమాలు పెరిగిపోయాయని ఆరోపించారు. అడ్డగోలు రిజిస్ట్రేషన్లతో ప్రజలు నష్టపోకుండా చూడాలన్నదే తమ ప్రభుత్వం ఉద్దేశమని అన్నారు. అక్రమ లే అవుట్లపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని హెచ్చరించారు. వైసీపీ హ యాంలో నిబంధనలకు విరుద్ధంగా వెంచర్లు, భూ లావాదేవీలు చేశారని ఆరోపించారు. తమ ప్రభుత్వాన్ని, అధికార ప్రజాప్రతినిధులను లక్ష్యంగా చేసుకుని వైసీపీ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ దుష్ప్రచారం చేసినా చర్యలపై వెనకడుగు వేసేది లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ, అసైన్డ్ భూములు కొట్టేసి వేసిన వెంచర్ల విషయంలో ఎవర్నీ వదిలిపెట్టమని హెచ్చరించారు. వ్యవసాయ భూమి 12 సెంట్లపైనే రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉందని అన్నారు. కానీ చిలకలూరిపేటలో 2, 3 సెంట్లు కూడా రిజిస్ట్రేషన్ చేస్తున్నారని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.

# జగన్ హయాంలో విధ్వంసం తప్ప అభివృద్ధి ఏదీ

## ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్‌కు కేంద్రం 1800 కోట్లు సాయం

## ఎలాంటి పరిశ్రమలకైనా ఇక్కడ ఏర్పాటు చేసుకునే వీలు

## ఎమ్మెల్యే గౌరు చరితతో కలసి సందర్శించిన మంత్రి భరత్

కర్నూలు,ఆగస్ట్ 9 : జగన్ ప్రభుత్వంలో విధ్వంసం తప్పితే.. అభివృద్ధి జాడ లేదని ఆంధ్రప్రదేశ్ పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ ఆరోపించారు. ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్‌లో పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తున్నామని తెలిపారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డితో కలిసి ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్‌ను మంత్రి భరత్ శుక్రవారం నాడు పరిశీలించారు. కేంద్ర ప్రభుత్వం సైతం ఓర్వకల్లు ఇండస్ట్రియల్ జోన్‌లో మౌలిక సదుపాయాల కల్పనకు రూ.1800 కోట్లు ఇస్తున్నట్లు తెలిపిందని అన్నారు. శ్రీ సిటీ గ్రీన్ జోన్‌లో ఉందని, ఓర్వకల్లు రెడ్ జోన్‌లో ఉండటంతో ఎలాంటి పరిశ్రమలైనా ఇక్కడ ఏర్పాటు చేయొచ్చని వివరించారు. ఇలాంటి చోట మౌలిక సదుపాయాలు బాగా కల్పిస్తే ఓర్వకల్లులో పరిశ్రమలు భారీగా ఏర్పాటయ్యేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. అందుకే బెస్ట్ కన్సల్టెన్సీతో మాట్లాడి ఇండస్ట్రియల్ జోన్‌లో సమస్యలేమైనా ఉంటే గుర్తించి సరిచేసుకుంటామని మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. జయరాజ్ ఇస్పత్ స్టీల్ ఫ్యాక్టరీని సందర్శించి యాజమాన్యం, పరిశ్రమల శాఖ అధికారులతో మంత్రి సమావేశం అయ్యారు. ఎయిర్‌పోర్టు సమీపంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో సీఎం చంద్రబాబు ఇండస్ట్రియల్ జోన్‌కు శంకుస్థాపన చేసిన ప్రాంతాన్ని మంత్రి పరిశీలించారు. నీరు, విద్యుత్, ఇతర మౌలిక సదుపాయాల కల్పనపై ఏపీఐఐసీ అధికారులతో చర్చించారు. జయరాజ్ ఇస్పత్ స్టీల్ ఫ్యాక్టరీని సందర్శించి ఫ్యాక్టరీ యాజమాన్యం, ఏపీఐఐసీ అధికారులతో సమీక్షించారు. జయరాజ్ ఇస్పత్ స్టీల్ ఫ్యాక్టరీకి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. కొంతమంది వ్యక్తులు విజయవాడలో అంబేద్కర్ శిలాఫలకాన్ని ధ్వంసం చేయడాన్ని మంత్రి భరత్ ఖండించారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ.. ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోయిన పరిశ్రమలు మళ్లీ ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిగా ఉన్నాయని వివరించారు. గడిచిన ఐదేళ్లలో విధ్వంసం తప్ప జరిగిందేమీ లేదని విమర్శించారు. తమ ప్రభుత్వం అభివృద్ధే మంత్రంగా ముందుకు వెళుతోందని మంత్రి భరత్ ఉద్ఘాటించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎన్నో ఇబ్బందులను జయరాజ్ ఇస్పత్ స్టీల్ ఫ్యాక్టరీ యాజమాన్యం ఎదుర్కొందని గుర్తుచేశారు. మళ్లీ టీడీపీ ప్రభుత్వం రావడంతో ఇప్పుడున్న ఫ్యాక్టరీని మరింత విస్తరించేందుకు ముందుకు వస్తోందని తెలిపారు. గడిచిన ఐదేళ్లలో జగన్ ప్రభుత్వ సహకారం లేకపోవడంతో జయరాజ్ ఇస్పత్ స్టీల్ ఫ్యాక్టరీ నిర్మాణం నెమ్మదిగా సాగిందని చెప్పారు. ప్రభుత్వం తరుపున ఫ్యాక్టరీకి అందించాల్సిన విద్యుత్, వాటర్, రైల్వే సైడింగ్స్ ఏదీ గత ప్రభుత్వం చేయలేదన్నారు. జగన్ ప్రభుత్వ హయాంలో ఏపీ నుంచి వెళ్లిపోయిన ఓ పరిశ్రమ చెన్నైలో రూ.3 వేల కోట్లతో ఎ÷-లాంటును ఇప్పుడు నడుపుతుందని చెప్పారు. మళ్లీ ఏపీకి రావడానికి వారు ఆసక్తిగా ఉన్నారని మంత్రి భరత్ అన్నారు. జయరాజ్ ఇస్పత్ స్టీల్ ఫ్యాక్టరీ యాజమాన్యం సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. తమ ప్రభుత్వం మరో రెండు దశాబ్దాల పాటు కొనసాగుతుందని ఉద్ఘాటించారు. పారిశ్రామికవేత్తలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. రాబోయే రోజుల్లో ఏపీని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తామని అన్నారు. ఓర్వకల్లు ఇండస్ట్రియల్ జోన్‌లో పెట్టుబడులు ఊహించిన దానికంటే ఎక్కువగానే వస్తాయని చెప్పారు. ఇక్కడ నీరు, విద్యుత్, రోడ్డు, రైల్వే లైన్ ఇతర సమస్యలన్నీ పరిష్కరిస్తామని అన్నారు. త్వరలోనే కర్నూలు నుంచి విజయవాడకు విమాన సర్వీసులు ప్రారంభమవుతాయని మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు.

# పంద్రాగస్ట్ వేడుకలకు ఏర్పాట్లు

## విజయవాడలో సిఎం చంద్రబాబు పతాకావిష్కరణ

## కాకినాడలో డిప్యూటి సిఎం పవన్ జెండా వందనం

## ఆయా జిల్లాల్లో పాల్గొనే మంత్రుల జాబితా విడుదల

అమరావతి,ఆగస్ట్ 9 : రాష్ట్ర, జిల్లా స్థాయిలో స్వాతంత్ర్య వేడుకల నిర్వహణపై ఏపీ సాధారణ పరిపాలన శాఖ ప్రొటోకాల్ విభాగం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్టాస్థాయిలో నిర్వహించే వేడుకల్లో సీఎం చంద్రబాబు పాల్గొంటారని తెలిపింది. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జాతీయ పతాకాన్ని ఉదయం 9 గంటలకు సీఎం ఆవిష్కరిస్తారని, జిల్లా స్థాయిలో మంత్రులు పతాకావిష్కరణ చేస్తారని తెలిపింది. ఈ మేరకు వేడుకల్లో పాల్గొనే మంత్రులు వివరాలను వెల్లడించింది. కాకినాడలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ జాతీయ జెండాను ఎగురవేస్తారని, అల్లూరి సీతారామరాజు జిల్లాలో కలెక్టర్ దినేశ్‌కుమార్ పతాకాన్ని ఆవిష్కరిస్తారని తెలిపింది. జిల్లాల్లో పాల్గొనే మంత్రుల వివరాలను వెల్లడించింది. శ్రీకాకుళం- అచ్చెన్నాయుడు, విజయనగరం- కొండపల్లి శ్రీనివాస్, పార్వతీపురం మన్యం- గుమ్మిడి సంధ్యారాణి, విశాఖపట్నం- అనగాని సత్యప్రసాద్, అనకాపల్లి- వంగలపూడి అనిత, తూర్పుగోదావరి- కందుల దుర్గేశ్, డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ- వాసంశెట్టి సుభాష్, పశ్చిమగోదావరి- నిమ్మల రామానాయుడు, ఏలూరు- కొలుసు పార్థసారథి, కృష్ణా- కొల్లు రవీంద్ర, గుంటూరు- నారా లోకేశ్ పల్నాడు- నాదెండ్ల మనోహర్, బాపట్ల- గొట్టిపాటి రవికుమార్, ప్రకాశం- డోలా బాలవీరాంజనేయస్వామి శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు-పి. నారాయణ, చిత్తూరు- సత్యకుమార్, కడప- ఎన్ఎండీ ఫరూక్, అన్నమయ్య- మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, తిరుపతి- ఆనం రామనారాయణరెడ్డి, నంద్యాల- బీసీ జనార్దన్‌రెడ్డి, కర్నూలు- టీజీ భరత్, అనంతపురం- పయ్యావుల కేశవ్, శ్రీ సత్యసాయి- సవితలు జెండా ఆవిష్కరణలో పాల్గొంటారు.

# పూర్ణపాడు లాబేసు వంతెన నిర్మాణం పూర్తి చేస్తా

## గిరిజనులకు హామీ ఇచ్చిన సిఎం చంద్రబాబు

విజయవాడ,ఆగస్ట్ 9 : పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం నియోజకవర్గ పరిధిలో గల కొమరాడ మండలంలో ఉన్న పూర్ణపాడు లాబేసు వంతెన నిర్మాణం పూర్తి చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. శుక్రవారం విజయవాడలో జరిగిన ప్రపంచ ఆదివాసి దినోత్సవం వేడుకల్లో ఆయన పాల్గని ప్రసంగించారు. ఈ సందర్భంగా కొమరాడ మండలంలోని దీర్ఘకాల సమస్యగా ఉన్న వంతెన పనులు పూర్తి చేస్తామని చంద్రబాబు హామీ ఇవ్వడంతో గిరిజన ప్రాంత ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. గతంలో టిడిపి ప్రభుత్వ హయాంలోనే వంతెన 70 శాతం పనులు జరిగాయని ఇప్పుడు కూడా టిడిపి ప్రభుత్వం హయాంలోనే వంతెన పనులు పూర్తి చేస్తామని టిడిపి ఎమ్మెల్యే తోయిక జగదీశ్వరి కూడా గతంలో హామీ ఇవ్వడంపై గిరిజన సంఘాలు, గిరిజన ప్రజలు టిడిపి ప్రభుత్వానికి కఅతజ్ఞతలు తెలుపుకుంటున్నారు. ఏది ఏమైనా వంతెన నిర్మాణం పూర్తయితే తొమ్మిది పంచాయతీల ప్రజలతో పాటు మూడు మండలాల ప్రజలకు అటు ఒడిశా రాష్ట్రం ప్రజలకు ఈ వంతెన ఎంతగానో ఉపయోగపడుతుందని ఈ ప్రాంత ప్రజలు అంటున్నారు. వంతెన నిర్మాణం పై ఏకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి హామీ ఇవ్వడంపై ఈ ప్రాంత ప్రజలు చంద్రబాబును అభినందిస్తున్నారు. వర్షాలు తగ్గిన వెంటనే వంతెన పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని స్థానిక ఎమ్మెల్యే తెలిపారు.

# విగ్రహాన్ని అడ్డం పెట్టుకుని దాడులు

విశాఖపట్నం,ఆగస్ట్9 : భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహంపై అగంతకుల ముసుగులో వైసీపీ దాడి చేసిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆరేటి మహేష్ బాబు ఆరోపించారు. మహనీయుల విగ్రహాలపై దాడులు చేసి రాష్ట్రంలో అశాంతిని సృష్టించాలని వైసీపీ కుట్రలు చేస్తుందని విమర్శించారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు దళిత, గిరిజనులపై దాడులు జరిగినప్పుడు వైసీపీ ప్రజా ప్రతినిధులు ఎందుకు ధర్నాలకు దిగలేదు? అని ప్రశ్నించారు. విదేశీ విద్యోన్నతి పథకానికి అంబేద్కర్ పేరును తొలగించి జగన్ రెడ్డి పేరుని పెట్టినప్పుడు వైసీపీ దళిత నేతలు ఏం చేశారని ప్రశ్నించారు.
కులాలు, మతాల మధ్య చిచ్చు పెట్టి అల్లర్లు రేపడం జగన్ రెడ్డికి వెన్నతో పెట్టిన విద్య.. హత్యా రాజకీయాలకు వైసీపీ పెట్టింది పేరని విమర్శించారు. వైసీపీ నాయకులు అసంబద్ధంగా సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌లపై అవాకులు చెవాకులు పేలితే తాటతీస్తామని ఆరేటి మహేష్ బాబు హెచ్చరించారు.

# టమాటా రైతులకు మంచికాలం

## అమాంతంగా పడిపోకుండా ధరల స్థిరీకరణ

## ధరలు పెరగడంతో ఆనందంలో రైతాంగం

చిత్తూరు,ఆగస్ట్ 9 : ఉమ్మడి చిత్తూరు జిల్లా పడమటి మండలాల్లో ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన టమోటా రైతులు క్రమంగా లాభాల్లో పడుతున్నారు. ఇటీవల టమాటా ధరలు గతంలో లాగా అమాంతంగా పడిపోవడం లేదు. మార్కెట్లో స్థిరీకరణ సాగుతోంది. ఇటీవల మరోమారు టమాటా ధరలు అమంతంగా వందకు పెరిగాయి. ఇప్పుడు 40-50 మధ్యన కొనసాగుతున్నాయి. దీంతో రైతులకు గిట్టుబాటు ధరలు వస్తున్నాయి. పంట ఎక్కువగా సాగు చేసి గిట్టుబాటు ధరలు దక్కడంతో లాభాలు పండించారు. గతంలో ఏటా పండించిన పంటలకు పతనమైన ధరలతో దిక్కుతోచని స్థితిలో ఉన్న రైతులకు ఇటీవలి ధరలు భారీగా లాభాలు తెచ్చి పెట్టాయి. గతంలో టమోటా ఇతర ఉద్యాన పంటలకు, పూలతోటల సాగుకు ఎకరాకు రూ.5 నుంచి 15 వేల వరకూ ప్రభుత్వం ప్రోత్సాహకరంగా అందజేసేది. దీంతో పెట్టుబడులకు రైతులు తడుముకోవలసిన పని ఉండేది కాదు. అదే విధంగా టమోటా ధరలు కనిష్ట స్థాయికి పడిపోయినప్పుడు ప్రభుత్వం చొరవ తీసుకుని గిట్టుబాటు ధరకు కొనుగోలు చేసి ధరల పతనాన్ని నియంత్రించేది. గత మూడేళ్లుగా ఆ పరిస్థితులు లేవు. ఏ పంట పెట్టాలన్నా రైతులు పెద్ద సాహసమే చేయాల్సి వచ్చేది. ఇక్కడ రైతులు కష్ట, నష్టాలను ఓర్చుకుంటూ ఏళ్లుగా టమోటా పంటనే సాగు చేస్తూ జీవనం సాగించారు. ఎకరా పొలం దగ్గర నుంచి పది ఎకరాల పొలం ఉన్న రైతు వరకు ఈ సీజన్‌లో ఎంతో కొంత పంట సాగు చేస్తేనే వారికి తృప్తి. అంతేకాక అధునాతన పంట విధానంతో జిల్లా, ఇతర ప్రాంతాల రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారు.ఇప్పుడు లాభాలు లక్షల్లో ఆర్జిస్తున్నారు. ఇక తమకు ధోకా లేదన్న రీతిలో ధీమాగా ఉన్నారు. పంట సాగు ప్రకృతి వైపరీత్యాలు, ధరలు పతనంతో కుదేలు చేసినా మంచి రోజులు రాకపోతాయా అన్న ఆశతో ఇంతకాలం ఎదురు చూశారు. అనూహ్య రీతిలో మే నెల చివరివారం నుంచి టమోటా ధరలు పుంజుకున్నాయి. జూన్‌లో ధరలు చుక్కలనంటాయి. మదనపల్లె, కలికిరి, పలమనేరు, కలకడ, గుర్రంకొండ మార్కెట్లలో కిలో రూ.వందకు చేరుకుంది. బహిరంగ మార్కెట్లలో వినియోగదారులు కిలో రూ.100 నుంచి రూ.125 వరకూ ధర పెట్టి కొనక తప్పలేదు. ఈ సీజన్‌లో ధైర్యం చేసి సాగు చేసిన కొంతమంది రైతులను లక ్షాధికారులను చేసింది. ధరలు ఆశాజనకంగా ఉండటంతో అప్పటి వరకూ స్తబ్దుగా ఉన్న రైతులు టమోటా సాగుకు పూనుకున్నారు. దీంతో దిగుబడి ఇబ్బడి ముబ్బడిగా పెరిగిన టమోటాలు మార్కెట్లను ముంచెత్తాయి. ఫలితంగా ధరలు కూడా కలసివచ్చి రైతులను లక్షాధికారులను చేశాయి. ఎకరాకు దాదాపు రూ.2 లక్షల వరకు పెట్టుబడులు పెట్టి రెండు చేతుల ఆర్జించారు.
ప్రతికూలతలను అధిగమించి పంటను సాధించి ధరలు పెరగంతో రైతులకు ఊరట దక్కింది. రైతులకు కావాల్సిన సౌకర్యాలను ప్రభుత్వం గుర్తించి ఆదుకుంటే రైతులకు కొంతైనా ఉపశమనం కలుగుతుంది. ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించాలి. భారీ పంట వ్యయంతో కూడిన టమోటా సాగుపై రైతులు ఆసక్తి చూపుతున్నారు. విధి వక్రీకరిస్తే తలకిందులయ్యే పరిస్థితి ఎదురవుతోంది. రైతులకు అధికారులు తమ సూచనలు, సలహాలు అందించి టమోటాలో అంతర పంటల సాగు ఇతర లాభదాయ కమైన పంటల సాగుపై అవగాహన కల్పిస్తే నష్టాల నుంచి రైతు బయట పడే ఉపశమనం కలుగుతుంది.

# వైసిపికి మరో భారీ షాక్

## పార్టీకి పదవులకు ఆళ్లనాని రాజీనామా

## ప్రత్యక్ష రాజకీయాలకు దూరం అంటూ ప్రకటన

ఏలూరు,ఆగస్ట్ 9 : ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాజయం పాలైన తర్వాత ఆ పార్టీకి అన్నీ ఎదురుదెబ్బలే తగులుతున్నాయి. పార్టీని గాడిలో పెట్టడానికి నానా తిప్పలు పడుతున్న అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి నేతలు దిమ్మతిరిగే షాకులిస్తున్నారు. ఒకరా ఇద్దరా పదుల సంఖ్యలో ముఖ్య నేతలు, మాజీలు రాజీనామా చేసేసి టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల్లో చేరిపోతున్నారు. ఇంకొందరు రాజీనామా చేసి కండువా కప్పుకోవడానికి మంచి రోజు కోసం ఎదురుచూస్తున్నారు. మరోవైపు మాజీలు ఒక్కొక్కరుగా పార్టీని వీడుతున్నారు. సరిగ్గా ఈ పరిస్థితుల్లో సీనియర్ నేత, జగన్‌కు అత్యంత నమ్మకస్తుడిగా ఉన్న ఆళ్ల కాళీ కృష్ణ శ్రీనివాస్ (ఆళ్ల నాని) రాజీనామా చేసారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో వైసీపీకి పెద్ద దిక్కుగా ఉన్న ఆళ్ల నాని పార్టీకి గుడ్ బై చెప్పేశారు. ఏలూరు జిల్లా అధ్యక్ష పదవితో పాటు నియోజకవర్గ ఇంఛార్జ్ పదవికి కూడా ఆళ్ల రాజీనామా చేశారు. వ్యక్తిగత కారణాలతోనే పదవులకు రాజీనామా చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఇకపై తాను ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉండాలని నిర్ణయించినట్లు స్పష్టం చేశారు. ఈ మేరకు తన రాజీనామా లేఖను వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి పంపారు. అయితే.. గత కొన్ని రోజులుగా పార్టీలో జరుగుతున్న పరిణామాల పట్ల నాని అసంతృప్తిగా ఉన్నట్లు వైసీపీ వర్గాల్లో పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. ఈ విషయాలపై నాని గానీ.. ఆయన ప్రధాన అనుచరులు, ద్వితీయ శ్రేణి నేతలు ఎక్కడా స్పందించం లేదు. రాజీనామాను వైసీపీ హైకమాండ్ అంగీకరిస్తుందా లేకుంటే తాడేపల్లి ప్యాలెస్‌కు పిలిపించి వైఎస్ జగన్ బుజ్జగిస్తారా..? అనేది తెలియట్లేదు. ఆళ్ల నాని.. వైఎస్ కుటుంబానికి వీరవిధేయుడు. వైఎస్ జగన్ రెడ్డికి కూడా అత్యంత నమ్మకస్తుడు. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 2004, 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున పోటీచేసిన ఆయన విజయం సాధించారు. వైఎస్సార్ మరణాంతరం వైఎస్ జగన్ సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వైసీపీ తరపున తొలిసారి పోటీచేసిన నాని.. 2014 ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి బడేటి కోట రామారావు చేతిలో ఘోర పరాజయం పాలయ్యారు. వైఎస్ ఫ్యామిలీకి సన్నిహితుడు కావడంతో 2017లో ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టారు జగన్. 2019 ఎన్నికల్లో ఇదే నియోజకవర్గం నుంచి పోటీచేసిన నాని.. 4,072 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. అటు వైసీపీ కూడా 151 సీట్లతో అధికారంలోకి రావడంతో మంత్రి వర్గంలో ఆళ్లకు చోటు దక్కింది. డిప్యూటీ సీఎంతో పాటు ఆరోగ్య కుటుంబ సంక్షేమ, వైద్య శాఖ మంత్రి పదవి దక్కించుకున్నారు. అయితే.. 2024 ఎన్నికల్లో నాని ఘోర పరాజయం పాలయ్యారు. మొదట్లో కాస్తో కూస్తో పార్టీ కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన.. గత కొన్ని రోజులుగా పూర్తిగా దూరమయ్యారు. ఇప్పుడు ఏకంగా వైసీపీకే రాజీనామా చేసేశారు. నాని తదుపరి కార్యాచరణ ఏంటి అనేదానిపై క్లారిటీ లేదు.

# రాష్ట్రంలో ఆరాచక ..రెడ్ బుక్ పాలన

## ఆధిపత్యం కోసం వ్యవస్థల భ్రష్టు

## ఆధిపత్యం కోసమే దాడులకు తెగబడుతున్నారు

## సీతారామపురంలో సుబ్బారాయుడు కుటుంబానికి పరామర్శ

## హత్య కేసులో చంద్రబాబు, లోకేశ్‌లను చేర్చాలని జగన్ డిమాండ్

నంద్యాల,ఆగస్ట్ 9 : రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన కొనసాగుతోందని మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఏపీలో కూటమి ప్రభుత్వంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రెడ్ బుక్ పాలన సాగిస్తున్నారు. ఊళ్లలో ఆధిపత్యం కోసం వ్యవస్థలను భ్రష్టు పట్టిస్తున్నారు. రాళ్లు, రాడ్లు, కత్తులతో గ్రామంలో దాడులు చేస్తున్నారు. ప్రజలకు మంచి చేయాలన్న ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదు. రాష్ట్రంలో ఆరాచక పాలన జరుగుతుంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలన కాదు.. రెడ్ బుక్ పాలన చేస్తున్నారని అన్నారు. ఏపీలో లా అండ్ ఆర్డర్ నాశనం చేస్తున్నారు. ఏపీలో జరుగుతున్న హత్యల్లో చంద్రబాబు, లోకేష్‌లను ముద్దాయిలుగా చేర్చాలన్నారు. కేవలం ఆధిపత్యం కోసమే దాడులకు తెగబడుతున్నారని వైఎస్ జగన్ ఆరోపించారు. కావాలనే భయానక వాతావరణం సృష్టిస్తున్నారని.. ఇదెక్కడి పాలన అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీతారామపురంలో హత్యకు గురైన సుబ్బారాయుడు కుటుంబ సభ్యులను వైఎస్ జగన్ పరామర్శించారు. ఈ క్రమంలో వారి కుటుంబానికి వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం, వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడుతూ..'రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతోంది. మారణహోమం సృష్టించే పాలన చేస్తున్నారు. రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన అమలు చేస్తున్నారు. ఉళ్లలో ఆధిపత్యం కోసం వ్యవస్థలను భ్రష్టు పట్టిస్తున్నారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ నాశనం చేస్తున్నారు. పోలింగ్ బూత్‌లో ఏజెంట్‌గా కూర్చున్నాడని చంపేశారు. పోలీసుల సమక్షంలోనే పెద్దసుబ్బారాయుడిని చంపేశారు. సుబ్బారాయుడి భార్యపై కూడా దాడి చేశారు. పోలీసుల ఎదుటే నిందితులు ఉన్నా ఎందుకు పట్టుకోలేదు?. నిందితులు పారిపోవడానికి పోలీసులు సహకరించారు. ఎవరి ప్రోద్భలంతో పోలీసులు నిందితులకు సహకరించారు. ప్రతీచోటా ఇలాంటి ఘటనలే జరుగుతున్నాయి. నిందితుల కాల్ డేటా చూస్తే ఎవరు చేయించారో తెలుస్తుంది. హత్య చేయించిన వారిని కూడా జైల్లో పెట్టాలి. హత్య జరిగిన తర్వాత గ్రామానికి అడిషనల్ ఫోర్స్ ఎందుకు పంపలేదు?. హత్య చేసిన వారిని ఎందుకు పట్టుకోలేదు. ఇంత జరుగుతున్నా అదనపు బలగాలు ఎందుకు రాలేదు?. తుపాకులు, కత్తులు, రాడ్లు, కర్రలతో దాడులు చేస్తున్నారు. చంద్రబాబు, నారా లోకేష్ అండదండలతో ఎస్ఐ సమక్షంలో నరికేశారు. టీడీపీ ఎమ్మెల్యేలు మీటింగ్స్ పెట్టి చంపండి అంటూ చెబుతున్నారు. ఈ హత్యల్లో చంద్రబాబు, లోకేష్‌లను కూడా ముద్దాయిలుగా చేర్చాలని అన్నారు. చంద్రబాబు మహిళలను మోసం చేశారు. ప్రతి విద్యార్థికి రూ. 15 వేలు ఇస్తానని చెప్పి చంద్రబాబు మోసం చేశారు. ఎన్నికల సమయంలో మాయ మాటలు చెప్పారు. మన ప్రభుత్వమే ఉండి ఉంటే ఇప్పటికే అందరికి రైతు భరోసా అందేదని వైఎస్ జగన్ అన్నారు. నంద్యాల జిల్లా సీతారామాపురంలో మృతి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త సుబ్బారాయుడి కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్లారు. పరామర్శ అనంతరం మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో అరాచక పాలన జరుగుతోందని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అడుగుతారేమోనని సీఎం చంద్రబాబు భయానకం వాతావరణ కల్పిస్తున్నారంటూ జగన్ తనదైన శైలిలో ఆరోపణలు చేశారు. ఎన్నికల ముందు చంద్రబాబు ఇంటింటికి టీడీపీ వాళ్లను పంపించి అనేక హామీలు ఇస్తామని చెప్పించారని, కానీ అధికారంలోకి రాగానే మోసం చేస్తున్నారని వ్యాఖ్యానించారు. జగన్ అధికారంలో ఉండుంటే ప్రతి రైతుకు సొమ్ము అందేదని, అందరికీ సంక్షేమ పథకాలు అందేవని పేర్కొన్నారు. గ్రామాల్లో ఆధిపత్యం కోసం దాడులు చేస్తూ లా అండ్ ఆర్డర్ సమస్య సృష్టిస్తున్నారని, సీతారామాపురంలో సుబ్బరాయుడు కుటుంబ సభ్యులు పోలింగ్ బూత్‌లో ఏజెంటుగా కూర్చున్నాడని, అతడిని దారుణంగా హత్య చేశారని ఆరోపణలు చేశారు. ఈ ఘటనతో రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఉందా అని అనుమానం కలుగుతోందని వ్యాఖ్యానించారు. నారపురెడ్డి అనే వ్యక్తి ఎస్పైకి ఫోన్ చేసినా పోలీసులు సకాలంలో స్పందించ లేదని, కొంతసేపటికి ఎస్పై ఊరికి వచ్చినా పైఅధికారులకు ఫోన్లు చేస్తూ ప్రేక్షక పాత్ర పోషించారని నిందలు వేశారు. నారపురెడ్డి అనే వ్యక్తి ఫోన్ చేసినా పోలీసులు అదనపు బలగాలను పంపలేదని అన్నారు. సుబ్బరాయుడుని హత్య చేసిన వారిని పోలీసులు వెంటనే ఎందుకు అరెస్టు చేయలేదని జగన్ ప్రశ్నించారు. నిందితుల కాల్ డేటా బయటకు తీస్తే అసలు వ్యక్తులు వెలుగులోకి వస్తారని, కేవలం మర్డర్ చేసిన వారిపైనే కాదు, హత్య చేయించిన వారిపై కూడా కేసులు నమోదు చేయాలని జగన్ డిమాండ్ చేశారు. సీతారామాపురంలో హత్యకు గురైన సుబ్బారాయుడు కుటుంబానికి అండగా ఉంటానని, నిందితులకు కఠిన శిక్ష పడేంత వరకు న్యాయ పోరాటం చేస్తానని అన్నారు. ఇక సుబ్బరాయుడు కుటుంబానికి ప్రాణ రక్షణ కల్పించాలని జగన్ డిమాండ్ చేశారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
శనివారం 10
ఆగస్టు 2024




# ఇద్దరూ మా బిడ్డలే

**పతకాలు ఎవరికొచ్చినా సమానమే**

**నీరజ్, నదీమ్ తల్లుల ఆత్మీయ స్పందన**

**సోషల్ మీడియా ఫిదా**

ఢిల్లీ: విశ్వక్రీడల్లో భాగంగా గురువారం అర్ధరాత్రి ముగిసిన జావెలిన్ త్రో ఫైనల్‌లో స్వర్ణం, రజతం సాధించిన అర్షద్ నదీమ్ (పాకిస్థాన్), నీరజ్ చోప్రా (భారత్) మాతృమూర్తులు తమ కొడుకుల ప్రదర్శనపై స్పందించిన తీరు మానవతావాదులను హత్తుకునేలా చేసింది. నీరజ్ తల్లి సరోజ్ దేవి మాట్లాడుతూ.. 'నీరజ్ రజతం సాధించినందుకు సంతోషంగా ఉంది. ఫైనల్‌లో స్వర్ణం గెలిచిన నదీమ్ సైతం మా కొడుకు వంటి వాడే. వాళ్లంతా క్రీడాకారులు. అందరూ కష్టపడతారు. నదీమ్ చాలా మంచి ప్రదర్శనతో స్వర్ణం సాధించాడు. నీరజ్, నదీమ్ మధ్య పెద్దగా తేడాల్లేవు. మా ఇంట్లోకి పసిడి, వెండి పతకాలు వచ్చాయి. వాటిలో మాకు వ్యత్యాసం ఏమీ లేదు' అని తెలిపింది.

ఇక అర్షద్ తల్లి రజియా పర్వీన్ మాట్లాడుతూ.. 'నీరజ్ కూడా నా కొడుకుతో సమానం. అతడు నదీమ్ స్నేహితుడే గాక సోదర సమానుడు. ఆటలో గెలుపోటములు సహజం. నీరజ్‌కూ దేవుడి ఆశీర్వాదం ఉండాలి. అతడు ఇంకా పతకాలు గెలవాలి. నేను నీరజ్‌కూ పతకం రావాలని దేవుడిని వేడుకున్నా' అని వ్యాఖ్యానించింది. ఇరు దేశాల మధ్య చాలా కాలంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నా ఈ ఇద్దరు



అథ్లెట్ల తల్లుల వ్యాఖ్యలు మాత్రం ఎంతో పరిణితితో ఉండటమే గాక రెండు దేశాల ప్రజల మధ్య ఐక్యతను చాటాయని సోషల్ మీడియాలో నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. కాగా రజతం గెలిచిన తర్వాత నీరజ్‌తో ఫోన్‌లో మాట్లాడిన ప్రధాని మోదీ.. "ఫైనల్ ముగిశాక మీ తల్లి ఇంటర్వ్యూ చూశాను. 'స్వర్ణం పతకం గెలిచిన వ్యక్తి కూడా నా కొడుకుతో సమానం' అని ఆమె చెప్పింది. ఆమె వ్యాఖ్యలు క్రీడా స్ఫూర్తికి నిదర్శనం" అని కొనియాడారు.

**బరిలో నీరజ్.. బద్దలైన రికార్డులు**


భారత యువ అథ్లెట్ నీరజ్ చోప్రా గురువారం అర్ధరాత్రి బరిలో నిలిచిన జావెలిన్ త్రో ఫైనల్ సందర్భంగా ఒలింపిక్స్ వెబ్‌సైట్, యాప్‌నకు నెటిజన్లు పోటెత్తారు. ఈ ఎడిషన్‌లో మొదటిసారిగా వెబ్, యాప్‌ను 273 మిలియన్ల (సుమారు 27.3 కోట్ల మంది) యూజ ర్లు వీక్షించారు. తాజా ఎడిషన్‌లో ఇదే అత్యధికం. భారత హాకీ జట్టు కాంస్య పతక మ్యాచ్‌తో పాటు రాత్రి 11.55 గంటలకు మొదలైన నీరజ్ చోప్రా ఫైనల్ పోరును ప్రత్యక్షంగా వీక్షించేందుకు భారత క్రీడాభిమానులు అమితాసక్తి చూపించారని ఇంటర్నేషనల్ ఒలింపిక్ కమిటీకి చెందిన కార్పొరేట్ కమ్యూనికేషన్స్, పబ్లిక్ అఫైర్స్ డైరెక్టర్ కిస్టియన్ క్లా 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు.

# అమన్ అద్భుతం

**కాంస్య పోరులో మెరిసిన సెహ్రావత్..**

**రెజ్లింగ్‌లో భారత్‌కు తొలి మెడల్**

**పారిస్‌లో 'ఆరు'కు చేరిన పతకాల సంఖ్య**



పారిస్: ప్రతిష్ఠాత్మక ఒలింపిక్స్‌లో భారత మల్లయోధుల పతక హవా దిగ్విజయంగా కొనసాగుతున్నది. 1952లో కేడీ జాదవ్ చారిత్రక కాంస్యంతో మొదలైన రెజ్లింగ్ పతక ప్రస్థానం కొత్త పుంతలు తొక్కుతున్నది. స్టార్ రెజ్లర్ వినేశ్ ఫోగాట్ పసిడి పతక ఆశలు ఆవిరైన వేళ తాను ఉన్నానంటూ యువ రెజ్లర్ అమన్ సెహ్రావత్ చిరుతలా దూసుకొచ్చాడు. జపాన్ రెజ్లర్ చేతిలో సెమీస్‌లో ఓడిన అమన్..కాంస్య పతక పోరులో బెబ్బులిలా విరుచుకుపడ్డాడు. పూర్టోరికో రెజ్లర్ క్రజ్ డెరియన్‌కు చుక్కలు చూపిస్తూ వరుస రౌండ్లలో అద్భుత విజయాన్ని సొంతం చేసుకున్నాడు. ఆదిలో నెమ్మదించినా..పట్టు బిగించిన తర్వాత ప్రత్యర్థిని మెలికలు తిప్పుతూ వరుస పాయింట్లు కొల్లగొట్టాడు. డెరియన్ పుంజుకునేందుకు ఏ మాత్రం అవకాశమివ్వని అమన్..అతి పిన్న వయసులో ఒలింపిక్స్‌లో పతకం గెలిచిన తొలి భారత ప్లేయర్‌గా అరుదైన రికార్డు సొంతం చేసుకున్నాడు. తద్వారా పారిస్ ఒలింపిక్స్‌లో భారత్‌కు ఆరో పతకాన్ని అందించి ఔరా అనిపించాడు. అమన్ కాంస్య పతకంతో వరుసగా ఐదు ఒలింపిక్స్‌లో రెజ్లింగ్‌లో పతకాలు మనకు దాసోహమయ్యాయి. భారత యువ రెజ్లర్ అమన్ సెహ్రావత్ దేశానికి ఆరో పతకాన్ని అందించాడు. మహిళల విభాగంలో స్టార్ రెజ్లర్ వినేశ్ ఫోగాట్ అసమాన పోరాటంతో స్వర్ణం లేదా రజతం ఖాయం చేసినా ఫైనల్ పోరుకు కొన్నిగంటల ముందు ఆమె నిర్దేశిత బరువు కంటే వంద గ్రాములు అధికంగా ఉందని 'అనర్హత వేటు' ఎదుర్కోవడంతో ఈ క్రీడలో పతకంపై ఆశలు అడుగంటిన వేళ అమన్ మాత్రం ఆ లోటును తన పతకంతో పూరించాడు. పురుషుల 57 కిలోల ఫ్రీ స్టయిల్ విభాగంలో బరిలోకి దిగిన అమన్ సెమీస్‌లో ఓడినా కాంస్య పోరులో మాత్రం అదరహో అనిపించాడు. శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో అమన్ 13-5తో క్రజ్ డెరియన్ (పూర్టోరికో)ను ఓడించి కంచు మోత మోగించాడు. రెజ్లింగ్‌లో భారత్‌కు పారిస్‌లో ఇదే తొలి పతకం కాగా మొత్తంగా ఆరోవది. వినేశ్ పతకం విషయంలో నిరాశగా ఉన్న భారత క్రీడాభిమానులకు అమన్ కాంస్యం కాస్త స్వాంతన కలిగించేదే. అతడు తెచ్చింది కాంస్యమే అయినా ప్రస్తుత పరిస్థితులలో అది పసిడి కంటే ఎన్నో రెట్లు విలువైనది.

**ప్రణాళికతో 'పట్టు'బట్టి..**

సెమీస్‌లో జపాన్ రెజ్లర్ హిగూచి చేతిలో ఓడిన అమన్ కాంస్య పోరుకు మాత్రం పక్కా ప్రణాళికతో వచ్చాడు. ప్రత్యర్థిపై ఆది నుంచే ఎదురుదాడికి దిగాడు. అవతలి వైపు క్రజ్ కూడా దూకుడు చూపించడంతో పోరు కాస్తా హెూరాహెూరీ అయింది. తొలి బౌట్ ఆరంభమైన కొద్దిసేపటికే అమన్‌ను కిందకు పడగొట్టి తొలి పాయింట్ దక్కించుకున్న క్రజ్‌కు ఆ తర్వాత భారత రెజ్లర్ చుక్కలు చూపించాడు. క్రూజ్ కాళ్లను మెలేసి పదే పదే కింద పడగొడుతూ పాయింట్లు రాబట్టాడు. మొదటి రౌండ్ ముగిసేసరికి 6-3 ఆధిక్యంలో ఉన్న అతడు.. రెండో రౌండ్‌లో దూకుడును మరింత తీవ్రతరం చేశాడు. ముక్కుపై గాయమై రక్తపు చుక్కలు కారుతున్నా వెరువకుండా ఆటను కొనసాగించాడు. అమన్ 'పట్టు'కు తొలి బౌట్‌లో కాస్త ప్రతిఘటించిన పూర్టోరికో రెజ్లర్ కీలకమైన రెండో రౌండ్‌లో మాత్రం చేతులెత్తేశాడు. వీలు చిక్కినప్పుడల్లా అతడిని కిందపడేస్తూ పాయింట్లు రాబట్టడమే గాక ప్రత్యర్థిని ఊపిరాడనీయకుండా చేయడంలో అమన్ సఫలీకృతుడయ్యాడు.

# క్రికెటర్ సిరాజ్‌కు ఇంటి స్థలం

**జూబ్లీహిల్స్‌లో 600 గజాలు కేటాయించిన ప్రభుత్వం**


**ఖమ్మంలో మెడికల్ కాలేజీ ఏర్పాటు కోసం 52.26 ఎకరాలు**



హైదరాబాద్, ఆగస్టు 9 : హైదరాబాదీ క్రికెటర్, టీమిండియా ప్లేయర్ మహ్మద్ సిరాజ్‌కు రాష్ట్ర ప్రభుత్వం ఇంటిస్థలం కేటాయించింది. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 78లో 600 చదరపు గజాల స్థలాన్ని కేటాయిస్తూ రెవెన్యూ శాఖ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. భారత ప్లేయర్‌గా ఏడేండ్లుగా సేవలు అందిస్తుండటమేకాక, ఇటీవల ప్రపంచ కప్ గెలిచిన బృందంలో ఉన్న సిరాజ్‌కు ఉచితంగా స్థలాన్ని అప్పగిస్తున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. దీంతోపాటు పలు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ విభాగాలకు స్థలాలను కేటాయిస్తూ రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఖమ్మంలో మెడికల్ కాలేజీ ఏర్పాటు కోసం రఘునాథపాలెం, బల్లేపల్లిలో కలిపి 52.26 ఎకరాలను కేటాయించారు.ఖమ్మం జిల్లా రఘునాథపాలెంలో శ్రీ స్వామినారాయణ అంతర్జాతీయ గురుకుల పాఠశాల ఏర్పాటుకు 13.10 ఎకరాలను కేటాయించారు. ఎకరాకు రూ.11.25 లక్షలను మంజూరు చేశారు. గురుకులాలకు భవనాల నిర్మాణం కోసం నిర్మల్ జిల్లా సారంగపూర్‌లో 6 ఎకరాలు, వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం నాగరాజుపల్లిలో 11 ఎకరాలను కేటాయించారు. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు కోసం యాదాద్రి భువనగిరి జిల్లా దండు మల్కాపూర్‌లోని 6.23 ఎకరాల స్థలాన్ని, నల్గొండ జిల్లా చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో 6.18 ఎకరాలను టీజీఐఐసీకి అప్పగించారు.

ట్రాఫిక్ ట్రెయినింగ్ సెంటర్ నిర్మాణం కోసం కామారెడ్డి జిల్లా క్యాసపల్లిలో 3 ఎకరాల స్థలాన్ని కేటాయించారు. కేంద్ర హెూంశాఖకు చెందిన సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీస్ నిర్మాణం కోసం ప్రభుత్వం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో 800 చదరపు గజాలు, సబ్సిడరీ ఇంటెలిజెన్స్ బ్యూరో ఆఫీస్, సిబ్బంది క్వార్టర్ల నిర్మాణం కోసం నల్గొండ జిల్లా గొల్లగూడలో 10 గుంటల స్థలాన్ని, మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఏడున్నర గుంటలను కేటాయిస్తున్నట్లు పేర్కొన్నారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
Roaming News



## దిశా పటానీని ఇలా ఎప్పుడూ చూసి ఉండరు!

దిశా పటానీని ఇలా ఎప్పుడూ చూసి ఉండరు! ఫ్యాషనిస్టా కొత్త అవతారం ఇప్పుడు ట్రెండీ టాపిక్ గా మారింది. ఇన్నాళ్లు సీకే బ్రాండ్ ఫోటోషూట్లతో మతులు చెడగొట్టిన దిశా ఇప్పుడు సరికొత్త ట్రెండీ అవతార్ తో అభిమానుల ముందుకు వచ్చింది. సోషల్ మీడియాలో ఈ బ్యూటీ తాజా లుక్ వైరల్ గా దూసుకెళుతోంది. నిజానికి ఇది రెగ్యులర్ ఫ్యాషన్ ఎంపిక కానే కాదు. సంథింగ్ స్పెషల్ సెలెక్షన్ అని పొగిడేయాల్సిందే. దిశా పటానీ కొన్నేళ్లుగా ప్రఖ్యాత కెల్విన్ క్లెయిన్ ఇన్నర్ లు ధరించి వెబ్ లో హీట్ పుట్టించేది. అందుకు భిన్నంగా ఇప్పుడు ఒక చినుగుల డిజైనర్ ఫ్రాకులో కనిపించింది. ప్రస్తుతం ఈ ఫోటోగ్రాఫ్ ని యువతరం వైరల్ గా షేర్ చేస్తోంది. దిశా ఈ ఫోటోషూట్‌లో ఆయిలీ అందాలతో మతులు చెడగొడుతోంది. టోన్డ్ బాడీ, పర్ఫెక్ట్ ఫిట్ అందాలకు తగ్గట్టు టోన్డ్ లెగ్స్ సౌందర్యాన్ని దిశా ఈ ఫోటోషూట్ లో ఆవిష్కరించింది. అయితే ఈ డిజైనర్ లుక్ చూడగానే..... దిశాను అలా చినిగిన గోనె సంచులతో చుట్టేశారేమిటీ? అంటూ మాస్ అభిమానులు సరదాగా వ్యాఖ్యానిస్తున్నారు. మరోవైపు దిశా కోస్టార్ ఎల్లీ అవ్ రామ్ ఈ లుక్ స్టన్నింగ్ అంటూ ప్రశంసించారు. కెరీర్ మ్యాటర్ కి వస్తే... ఈ ఏడాది బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ 'కల్కి 2989 ఏడి'లో ప్రభాస్ సరసన నటించింది. ఈ భారీ చిత్రంలో గెస్ట్ రోల్ లో కనిపించిన దిశా, తదుపరి సూర్య కంగువలోను కనిపించనుంది. హిందీలో కామెడీ ఎంటర్ టైనర్ వెల్‌కమ్ టు ది జంగిల్ లో దిశా ప్రధాన పాత్రలో కనిపించనుంది. వర్షాల కారణంగా ఈ సినిమా చిత్రీకరణ అంతకంతకు ఆలస్యమైంది. ఆగస్ట్ 9 నుంచి తదుపరి చిత్రీకరణ పునఃప్రారంభం కానుంది. అక్షయ్ కుమార్, సునీల్ శెట్టి, రవీనా టాండన్, జాక్వెలిన్ ఫెర్నాండెజ్ సహా దిశా పటానీ ఇందులో నటిస్తున్నారు.

ఈ చిత్రంలో అక్షయ్ కుమార్ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. సంజయ్ దత్, సునీల్ శెట్టి, అర్షద్ వార్సీ, పరేష్ రావల్, జానీ లీవర్, రాజ్‌పాల్ యాదవ్, తుషార్ కపూర్, శ్రేయాస్ తల్పాడే, కృష్ణ అభిషేక్, కికు శారదా, దలేర్ మెహందీ, మికా సింగ్, రాహుల్ దేవ్, ముకేష్, రాహుల్ దేవ్ వంటి ప్రతిభావంతులు నటిస్తున్నారు. ఈ చిత్రం 20 డిసెంబర్ 2024న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కానుంది.

## అనుపమ.. కొంగు చాటు అందం!

మలయాళ బ్యూటీ అనుపమ పరమేశ్వరన్ టాలీవుడ్‌లో చాలా తొందరగానే తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును తెచ్చుకుంది. ఇటీవలే విడుదలైన "టిల్లు స్క్వేర్" సినిమాలో తన గ్లామర్ క్యారెక్టర్‌తో పాటు, రొమాంటిక్ సన్నివేశాల్లో నటించి ప్రేక్షకులను స్టన్ అయ్యేలా చేసింది. ఈ సినిమాతో అనుపమ తన కెరీర్‌లో ఒక కొత్త మలుపు తీసుకుందనే చెప్పాలి.


ఇంతవరకు గ్లామర్ పాత్రలు తగ్గిస్తానని చెప్పిన అనుపమ, ఇప్పుడు రొమాంటిక్ సీన్స్‌కు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. అయితే, అనుపమ కథల ఎంపికలో చాలా జాగ్రత్తగా ఉంటుంది. ప్రతి కథను, పాత్రను ఎంతో సమర్థవంతంగా చూసి ఆమోదిస్తుంది. కేవలం గ్లామర్ సీన్స్ కోసం పాత్రలను అంగీకరించే వాళ్ళల్లో అనుపమ చేరడం లేదని ఆమె గత సినిమాలను చూస్తే అర్థమవుతుంది.

కథలో ప్రాధాన్యత ఉన్న పాత్రలకు మాత్రమే ఆమె అంగీకారం ఇస్తుంది. అందువల్ల ఆమె కెరీర్ స్పీడ్ మిగతా హీరోయిన్స్‌తో పోల్చితే కొంచెం తక్కువగా కనిపిస్తుంది. ఇప్పుడు ఆమె తెలుగులో పాన్ ఇండియా సినిమాల్లో నటించే అవకాశం ఉన్నట్లు పరిశ్రమలో వినిపిస్తోంది. "టిల్లు స్క్వేర్" తర్వాత అనుపమకు పలు బడా ప్రొడ్యూసర్స్ నుండి ఆఫర్లు వస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఆమె చేతిలో ఐదు సినిమాలు ఉన్నాయని తెలుస్తోంది. తెలుగులో హీరోయిన్ ఒరియెంటెడ్‌గా సిద్ధమవుతోన్న "పరదా" మూవీ షూటింగ్ దశలో ఉంది. అలాగే మాతృభాష మలయాళంలో రెండు సినిమాలు చేస్తోంది. తమిళంలో "లాక్ డౌన్" అనే మూవీ కంప్లీట్ చేసింది, మరియు "బిసన్" అనే మరో మూవీ షూటింగ్ స్టేజ్‌లో ఉంది. ఇవి కాకుండా కొత్త ప్రాజెక్ట్స్‌కు సంబంధించిన కథలు వింటున్నట్లు తెలిసింది. ఓ స్టార్ హీరోతో కలిసి నటించే అవకాశం వస్తే, ఆమె రేంజ్ మరింత పెరిగే అవకాశం ఉందని ఇండస్ట్రీలో టాక్ వినిపిస్తోంది. అయితే తాజాగా అనుపమ పరమేశ్వరన్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో చీరలో ఉన్న ఫోటోలు షేర్ చేసింది. ఈ ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అనుపమ కొంగు చాటు అందాలతో నడుము వంపులతో స్టన్ అయ్యేలా స్టిల్స్ ఇచ్చింది. స్లిమ్ అయిన తర్వాత ఆమె లుక్స్ మరింత మెస్మరైజ్ చేస్తున్నాయి. ఈ కొత్త లుక్‌తో పాన్ ఇండియా స్థాయిలో తన కెరీర్‌ను మరింత పటిష్టం చేసుకునే దిశగా అనుపమ పరమేశ్వరన్ అడుగులు వేస్తున్నట్లు అనిపిస్తోంది.



## నేను ఒంటరినని చెప్పలేదే: కీర్తిసురేశ్

కెరీర్ ఆరంభంలో తాను ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నానని నటి కీర్తి సురేశ్ తెలిపారు. తాను నటించిన చాలా సినిమాలు బాక్సాఫీస్ వద్ద పరాజయం పొందాయని.. దాంతో చాలామంది తనని విపరీతంగా విమర్శించారని ఆమె చెప్పారు. వారి మాటల వల్ల కొన్ని సందర్భాల్లో తాను ఎంతో బాధపడ్డానని తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో చెప్పారు. అంతేకాకుండా తన రిలేషన్‌షిప్ స్టేటస్ గురించి మాట్లాడుతూ తాను సింగిల్ కాదని తెలిపారు.వర్క్ లైఫ్ విషయంలో చాలా సంతోషంగా ఉన్నా. మనసుకు నచ్చిన చిత్రాల్లో యాక్ట్ చేస్తున్నా. కెరీర్ ఆరంభంలో నేను యాక్ట్ చేసిన చాలా చిత్రాలు ఎ÷-లాప్ అయ్యాయి. దాంతో నేను ఎన్నో ట్రోల్స్ ఎదుర్కొన్నా. నాకు తెలిసి అత్యధిక ట్రోల్స్ ఎదుర్కొన్న దక్షిణాది నటిని నేనే. 'మహానటి' తర్వాత నాపై ట్రోల్స్ తగ్గాయి. విమర్శలను నేనూ స్వాగతిస్తా. వివరణాత్మక విమర్శల నుంచి కొత్త విషయాలు నేర్చుకుంటా. కానీ, కొంతమంది కావాలని నెగెటివ్ కామెంట్స్ చేస్తుంటారు. వాటిని పెద్దగా పట్టించుకోను. ఎక్కడా రియాక్ట్ కాను. కాలమే అన్నింటికీ సమాధానం చెబుతుందని భావిస్తున్నా అని కీర్తి సురేశ్ తెలిపారు. పెళ్లి గురించి మాట్లాడుతూ.. ఇద్దరు వ్యక్తులు ఒకరికొకరు గౌరవం ఇచ్చుకుంటూ జీవితాన్ని కొనసాగించడమే పెళ్లి అని నా భావన అని అన్నారు. దీంతో విలేకరి సింగిల్‌గా ఉంటున్నారు. బోర్‌గా అనిపించడం లేదా? అని ప్రశ్నించగా.. సింగిల్ అని నేను చెప్పలేదుగా అని నవ్వుతూ బదులిచ్చారు. ఈ వ్యాఖ్యలు ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారాయి. కీర్తిసురేశ్ రిలేషన్‌లో ఉన్నారని పలువురు నెటిజన్లు భావిస్తున్నారు. అదే విషయాన్ని ఆమె పరోక్షంగా చెప్పిందనుకుంటున్నారు. కీర్తిసురేశ్ నటించిన తాజా చిత్రం 'రఘు తాత'. సుమన్‌కుమార్ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఆగస్టు 15న ఇది విడుదల కానుంది. మరోవైపు, ఆమె 'బేబీ జాన్'తో బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నారు. వరుణ్ ధావన్ హీరోగా ఈ సినిమా సిద్ధమవుతోంది.



Printed, published and owened by GOTTIPARTHI MADHURI, printed at MADHURI OFFSET PRINTERS H.NO 3-133, BC colony yadagirigutta, dist : Yadadri Buvanagiri pin : 508115, Ts Publictions at Madhuri publications. Editor : GOTTIPARTHI BHASKER. RNA TELTEL /2021/80986